# కర్నూలు | నంద్యాల వార్త

15 నవంబర్, 2024 శుక్రవారం పేజీలు 4


## చిరుధాన్యాల సాగును.. ప్రోత్సహించండి : జిల్లా కలెక్టరు జి రాజకుమారి



**నంద్యాల, నవంబర్ 14, ప్రభాతవార్త ప్రతినిధిః**
జిల్లాలో చిరుధాన్యాల సాగును ప్రోత్సహించేందుకు రైతుల్లో అవగాహన తీసుకురావాలని జిల్లా కలక్టర్ ఉద్యానశాఖ అధికారులను అదేశించారు. గురువారం పాణ్యం మండల అనుపూరు గ్రామంలో మొబైల్‌ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్‌ను కలెక్టర్ సందరి ్శంచారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టరు రాజకుమారి మాట్లాడుతూ ప్రధాన మంత్రి సూక్ష్మ ఆహార శుద్ధి పరిశ్రమల క్రమబద్ధీకరణ పథకం కింద చిరుధాన్యాలను క్రమబద్ధికరించి మార్కెంటింగ్ కల్పించేందుకు శ్రద్ధ తీసుకోవాలని ఉద్యానశాఖ అధికారులను అదేశించారు. నందవరం చౌడేశ్వరీ రైతు ఉత్పత్తిదారుల సాగుచేసిన జామతోటను కలెక్టర్ పరిశీలించారు. అధిక ఆదాయం వచ్చే ఉద్యానపంటలు సాగుచేపట్టెందుకు రైతులను ప్రోత్సహించా లని కలెక్టర్ సూచించారు. కార్యక్రమంలో ఉద్యానశాఖ అధికారి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## నేడు యాగంటిలో కార్తీక లక్ష దీపోత్సవం

**- పాల్గొననున్న ఆర్అండ్‌బీ శాఖ మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి దంపతులు**

**బనగానపల్లె, నవంబర్14, ప్రభాతవార్త:**
బనగానపల్లె మ ండలంలోని ప్రముఖ శైవక్షేత్రమైన యాగంటి శ్రీ ఉమామహేశ్వరస్వామి దేవస్థానంలో పవిత్ర కార్తీక మాసోత్స వాల్లో భాగంగా శుక్రవారం కార్తీక పౌర్ణమి సందర్భంగా సాయంత్రం దేవస్థానం ప్రాంగణంలో దేవస్థానం ఆధ్వర్యంలో కార్తీక లక్షదీపోత్స వం నిర్వహిస్తున్నట్లు ఆలయ ఈవో బి.చంద్రుడు గురువారం తెలిపారు. సాయంత్రం 6.30గంటలకు నిర్వహించే దీపోత్స వంలో ఆర్అండ్‌బీ శాఖ మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డి ఆయన సతీమణి బీసీ ఇందిరారెడ్డిలు పాల్గొనున్నట్లు ఆయన తెలిపారు. కార్తీక పౌర్ణమి సందర్భంగా దేవస్థానంలో ఉదయం స్వామి వారికి మహానా ్యసపూర్వక ఏకదశ రుద్రాభిషేకాలు, కుంకుమార్చనలు, సహస్రనామావళి పూజలు ఉంటాయన్నారు. లక్ష దీపోత్స వం అనంతరం భక్తాదులకు ఉచిత ప్రసాద వితరణ ఉంటుందన్నారు. ఈ దీపోత్స వంలో కార ్యక్రమంలో పెద్దఎత్తున మహిళలు పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని ఆయన కోరారు.



## అటకెక్కిన..శిశు సంక్షేమం..!

- అంగన్‌వాడి పాఠశాలకు వచ్చిన ఒకే ఒక్కడు
- పిల్లలను నేను పిలవను..వస్తే అంగన్‌వాడి కేంద్రాన్ని తెరుస్తా
- అంగన్‌వాడి కేంద్రం టిచర్ హుకుం..
- గార్లదిన్నెలో అంగన్‌వాడి టిచర్ పని చేయడం లేదని పిర్యాదులు



**స్త్రీ, శిశు సంక్షేమం కోసం ప్రభుత్వం ఏర్పాటు చేసిన స్త్రీ శిశు సంక్షేమశాఖ పనితీరు అద్వాన్నంగా మారింది. స్త్రీ శిశు సంక్షేమ శాఖ ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన అంగన్‌వాడి కేంద్రాల పనితీరు అద్వాన్నంగా మారింది. అంగన్‌వాడి కేంద్రాల పర్యవేక్షణ, పిల్లలకు విద్యను బోధించడానికి ఏర్పాటు చేసిన అంగన్‌వాడి టిచర్ల పనితీరు నామమాత్రంగా మారింది. మూడు సంవత్సరాల నుండి ఐదు సంవత్సరాల పిల్లలకు విద్య, గర్భిణి, బాలింతలకు పౌష్టికాహరాన్ని అందించాలనే లక్ష్యంతో గ్రామ గ్రామాన అంగన్‌వాడి కేంద్రాలను ఏర్పాటు చేసిన అంగన్‌వాడి కేంద్రాలలో పని చేస్తున్న సిబ్బంది నిర్లక్ష్యధోరణితో నిర్వీర్యంగా మారుతున్నాయి. అంగన్‌వాడి కేంద్రాలకు పిల్లలు వచ్చినప్పటికి కనీసం హజరు కూడ వేయలేని దుస్థితిలో అంగన్‌వాడి వర్కర్ల ఉన్నారంటే అతిశయోక్తి కాదు. అంగన్‌వాడి కేంద్రంలో పని చేసే ఆయా సెలవు పెడితే పిల్లలను తీసుకుని రానని, పిల్లలువస్తే కేంద్రాన్ని తెరుస్తామని అంగన్‌వాడి టిచర్ చెప్పడం విశేషంగా మండలంలో నిర్లక్ష్యపు బాటలో నడుస్తున్న అంగన్‌వాడి కేంద్రాలపై ప్రభాతవార్త కథనం.**

**ప్యాపిలి నవంబరు14ప్రభాతవార్త:**
ప్యాపిలి మండలంలోని అంగన్‌వాడి కేంద్రాలలో నిర్వహకులు ఆలసత్వాన్ని పాటిస్తున్నారు. పలు గ్రామాలలో అంగన్‌వాడి కేంద్రాలలో పిల్లలు లేకపోవడం శోచనీయం. మండల పరిధిలోని గార్లదిన్నె గ్రామంలో రెండు అంగన్‌వాడి కేంద్రాలు ఉన్నాయి. రెండవ అంగన్‌వాడి కేంద్రంలో 16 మంది పిల్లలు ఉండగా ఒక్క పిల్లాడు హజరై ఒకే ఒక్కడుగా నిలిచారు. అంగన్‌వాడి వర్కర్ సెలవు పెట్టడం వల్ల పిల్లలు కేంద్రానికి రాలేదు. టిచర్ మాత్రం పిల్లలను పిల్చడానికి తాను వెళ్ళనని, పిల్లలు వస్తే తెరుస్తా లేకపోతే లేదనే నిర్లక్ష్యంగా ఉండటం ఏమిటో అధికారులకే తెలియాలి. పిల్లలు రాకపోవడంపై అడిగిన వారికి మాత్రం పిల్లలు భోజనానికి ఇంటికి వెళ్ళారని చెప్పడం పలు అనుమానాలకు తావి స్తోంది. అంగన్‌వాడి కేంద్రాలల్లోనే పిల్లలకు భోజనం పెడతారన్న కనీస సృహ లేకుండ అంగన్‌వాడి టిచర్ చెప్పడం ఏమిటన్నది డాలర్ల ప్రశ్నగా మిగిలింది. పిల్లలు అంగన్‌వాడి కేంద్రానికి వచ్చి భోజనానికి ఇంటికి వెళ్ళితే హజరు పట్టికలో హజరును ఎందుకు నమోదు చేయలేదని ప్రశ్నలు ఉదయిస్తున్నాయి. కనీస బాధ్యత కూడ లేకుండ అంగన్‌వాడి టిచర్ వ్యవహరిస్తున్నారని గ్రామస్తులు చెపుతున్నారు. బర్త్ సర్టిపికేట్ కోసం కేంద్రానికి వెళ్ళితే నేను ఇప్పుడు రాసి ఇవ్వనని, చాల పనులు ఉన్నాయని అంగన్‌వాడి టిచర్ చెపుతున్నారని గ్రామ ప్రజలు పిర్యాదు చేస్తున్నారు. అదే విధంగా గ్రామంలో ఒకటవ అంగన్‌వాడి కేంద్రంలో 14 మంది పిల్లలు ఉండగా, ఎనిమిది మంది మాత్రమే ఉన్నారు. గ్రామంలో అంగన్‌వాడి కేంద్రాల సిబ్బంది సరిగ్గా పని చేయడం లేదని గ్రామస్తులు తెలిపారు. అంగన్‌వాడి కేంద్రాలను నిరంతరం తనిఖీలు చేయాల్సి న సూపర్‌వైజర్లు తమ విధులను నామ్‌కే వాస్తిగా నిర్వహిస్తూ అడపదడప కేంద్రాలకు వచ్చి మొక్కుబడిగా తనిఖీ చేసి మమ అనిపిస్తున్నారు. ఒక వేళ తనిఖీలలో అవకతవకలు వెల్లడైన ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదన్నదని జగమెరిగిన సత్యం. అంగన్‌వాడి కేంద్రాలలో పని చేసే ఆయా సెలవులో ఉంటే టిచర్ పిల్లలను పిలుచుకుని మధ్యాహ్నం భోజనం పెట్టాల్సి ందేనని సూపర్‌వైజర్ వివరించారు. అంగన్‌వాడి





కేంద్రాల నిర్వహణ కోసం కోట్లాది రూపాయలను వ్యయం చేస్తున్నప్పటికి ప్రభుత్వ లక్ష్యం మాత్రం నేరవేరడం లేదు. ఇప్పటికైన పాలకులు, ఉన్నతాధికారులు స్పందించి స్త్రీ శిశు సంక్షేమం కోసం ఏర్పాటు చేసిన అంగన్‌వాడి కేంద్రాలలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరారు.

## అన్నివార్డుల్లో అభివృద్ధి పనులు

**- మేయర్ బి వై రామయ్య**

**కర్నూలు మున్సిపల్, నవంబర్ 14, ప్రభాతవార్తః**
నగరంలో మౌలిక సదుపాయాల కల్పన, వివిధ అభివృద్ధి పనులకు సంబంధించి అత్యవసర పనులకు ప్రాధాన్యత ఇస్తు అన్నివార్డులకు సమాంతరంగా నిధులుకేటాయిస్తున్నామని నగర మేయర్ బి వై రామయ్య అన్నారు. గురువారం నగర పాలక కార్యాలయంలో మేయర్ అధ్యక్షతన స్థాయి సంఘ సమావేశం నిర్వహించారు. కమిషనర్ ఎస్ రవీంద్రబాబు సభ్యులు ఎం విక్రసింహారెడ్డి, మిద్దె చిట్టెమ్మ, క్రాంతికుమార్, జుబేర్, యూనుస్ అధికారులు హాజరయ్యారు. సాధారణ నిధుల నుంచి రూ.3,81,43,000 నిధులను ఖర్చుచేయడానికి ఆమోదముద్ర వేశారు. సమావేశంలో అదనపు కమిషనర్ ఆర్‌జివి క్రిష్ణ, మేనేజర్ చిన్నరాముడు, ఆరోగ్యధికారి విశ్వేశ్వర్‌రెడ్డి, ఎస్‌ఈ జి రాజశేఖర్, సిటి ప్లానర్ ప్రదీప్, ఆర్‌ఓ జునైద్, టిపిఆర్‌ఓ వెంకటలక్ష్మీ, ఎంఈలు సత్యనారాయణ,శేషాసాయి, అకౌంట్స్ అఫీసర్ చుండి ప్రసాద్, సుబ్రమణ్యం తదితరులు పాల్గొన్నారు.





## సకల పాపహారిణి.. కార్తీక పౌర్ణమి..!

**- నేడు పౌర్ణమి పూజలు.. ముస్తాబైన శివకేశవ ఆలయాలు.**

**కోసిగి, నవంబరు 14, ప్రభాతవార్త:**
"చాంద్రమానం ప్రకారం ఎనిమిదో మాసంగా భక్తులకు కొంగు బంగారంగా కార్తీకం విరాజిల్లు తున్నది.. సకల చరాచర జగత్తును వృద్ధిచేసే లక్ష్మిపతి.. లయం చేసే శంకరుడు ఏకోన్ముక్తులై జీవజాలాన్ని ఆదుకునే గొప్ప మాసం కార్తీకం.. శివకేశవులను ఏకకాలంలో కొలిస్తే ముక్తిని పొందేందుకు కార్తీకం గొప్ప వరం.. చంద్రుడు కృత్తిక నక్షత్రం సమీపాన సంచరిస్తాడు.. అందుకే దీనికి కార్తీకమాసం అనే పేరు వచ్చింది.. ఏ మాసానికి లేని విశిష్టత దీనికి ఉంటుంది.. ఈ మాసంలో చేసిన పూజలు, దాన, ధర్మాలు, దీపారాధన, పురాణ శ్రవణంతో జన్మజన్మాల పాపాలు హరిస్తాయని ప్రతీతి.. అలాంటి మాసంలో వచ్చే పండుగ కార్తీక పౌర్ణమి.. దీనినే కైశిక, వైకుంఠ పౌర్ణమి అని పిలుస్తారని పండితులు తెలుపుతున్నారు"..

**కార్తీకమాసం చరిత్ర:** ఒకసారి కార్తీకమాసం చరిత్రను పురాణాల ప్రకారం తిరిగేస్తే.. మహాశివుడి దేహంలో సగభాగం(వామభాగం) ఉండాలని పార్వతి పరమశివుడిని కోరుకుంటుంది.. అందుకు కఠిన తపస్సు చేస్తుంది..పార్వతి తపస్సు ను మెచ్చిన శివుడు కరుత్తిక నక్షత్రం రోజున పర్వతాగ్రాన ఉవ్వెత్తు మంటలు సృష్టించి గిరి ప్రదక్షిణాలు చేయాలని పార్వతికి సూచిస్తాడు.. ప్రదక్షిణలు పూర్తి అయ్యాక తన దేహంలో పార్వతిని నిలుపుకుని అర్ధనారీశ్వరుడుగా పౌర్ణమి రోజున అవతరిస్తాడు.. అర్ధనారీశ్వరుడి రూపంలో శివుడిని కొలిచిన వారికి సకల పాపాలు తొలిగి ఐదోతనం కలకాలం నిలబడుతుందన్నది భక్తుల నమ్మకం.. కృత్తిక, పౌర్ణమి రెండు ఒకేనాడు వస్తాయి కాబట్టి కార్తీక పౌర్ణమిగా ప్రసిద్ధమైంది.. చంద్రుడు పరిపూర్ణంగా దర్శనమిచ్చే రోజు కార్తీక పౌర్ణమి.. చంద్రుడు పూర్ణంగా ఉన్న రోజు పూజలు చేస్తే సకల సంపదలు కలుగుతాయన్నది భక్తుల విశ్వాసం..

**కార్తీకపౌర్ణమి వ్రతం:** సంవత్సర కాలంలో ఉన్న ప్రతి నెలలో ఏదో ఒక వ్రతం నిర్వహించడం హిందువుల ఆనవాయితీ.. అన్నింటి కంటే కార్తీక వ్రతం ఎంతో గొప్పదని పురాణాలు చెబుతున్నాయని పండితులు వివరిస్తున్నారు.. బలి చక్రవర్తికి ఓ సందర్భంలో శరీరమంతటా మంటలు పుట్టాయట..కార్తీక మాసాన శివకేశవులను ఆరాధించి కార్తీకపౌర్ణమి వ్రతాన్ని ఆచరించాలని ప్రత్యేక పురోహితులు సూచించారట..దీంతో బలి చక్రవర్తి ఈ వ్రతాన్ని ఆచరించిన తరువాత మంటలు పూర్తిగా తగ్గిపోయాయట.. అప్పటి నుంచే కార్తీక పౌర్ణమి వ్రతం ఆచరణలోకి వచ్చిందని పురాణాల ప్రతీతి..

**లక్ష్మిదేవి కటాక్షం కోసమే దీపం:** ఈ కార్తీక మాసంలో ఇంటి ముందు దీపాన్ని వెలిగిస్తే లక్ష్మికటాక్షం కలుగుతుందన్నది నానుడి.. కార్తీకమాసం సందర్భంగా శివాలయంలో ఉసిరికాయపైన ఒత్తులు వెలిగించి ఆవు నెయ్యి, నువ్వుల నూనె, అవిశెనూనెతో దీపాలు వెలిగిస్తే ఎంతో పుణ్యం వస్తుందని తెలుపుతున్నారు..

పౌర్ణమి రోజున అరటి దొప్పలపై లేదా ఆకు మీద దీపాన్ని వెలిగించి నదిలో వదిలితే శుభం కలుగుతుందన్నది మహిళల ప్రగాఢ నమ్మకం.. దీపానికి ఎంతో విశిష్టత ఉంది.. దీపాన్ని సాక్షాత్తు భగవంతుడి స్వరూపంగా హిందువులు భావిస్తారు.. ప్రమిదల్లో ఉంచే ఒత్తిని శరీరంగా, జ్వాలను ప్రాణంగా, నూనెను కర్మ ఫలంగా పేర్కొంటారు.. నూనె అనే కర్మఫలం ఉన్నంత వరకే ఒత్తి అనే శరీరంలో జ్వాల అనే ప్రాణం ఉంటుందన్నది దీపంలోని తత్వం అని పురాణవేత్తలు వివరిస్తున్నారు..

## గ్రామీణ ప్రాంతాల్లో అక్షరాస్యత పెంచడమే లక్ష్యం : కర్నూలు జిల్లా ఎస్పీ

- అల్లుగుండు గ్రామంలో ప్రాథమిక పాఠశాలలో బాలల దినోత్సవానికి హాజరైన జిల్లా ఎస్పీ..
- విద్యార్థులతో మాట్లాడి బాలల దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన జిల్లా ఎస్పీ..

**వెల్దుర్తి,నవంబర్14,ప్రభాతవార్త**
ఫ్యాక్షన్ ప్రభావిత గ్రామీణ ప్రాంతాల్లో అక్షరాస్యతను పెంచడమే తమ లక్ష్యమని కర్నూలు జిల్లా ఎస్పీ జి.బిందుమాధవ్ అన్నారు.వెల్దుర్తి పోలీస్‌స్టేషన్ పరిధిలోని ఫ్యాక్షన్ గ్రామాల్లో ఒకటైన అల్లుగుండు గ్రామ ఎంపిపిఎస్ పాఠశాలలో గురువారం నిర్వహించిన బాలల దినోత్స వానికి జిల్లా ఎస్పీ ముఖ్యఅతిథిగా హాజరు కాగా పాఠశాల హెచ్ఎం,ఉపాధ్యాయులు పూలబోకె అందించారు. విద్యార్థులకు గులాబీ పూలతో జిల్లా ఎస్పీకి స్వాగతం పలికారు.బాలల దినోత్స వం పురస్కరించుకొని జిల్లా ఎస్పీ,హెచ్ఎం,ఉపాధ్యాయులు,విద్యార్థులతో కలిసి పండిట్ జవహార్‌లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.పాఠశాల ఆవరణలో జిల్లా ఎస్పీ మొక్కలు నాటి నీరు పోశారు.విద్యార్థులకు ఇష్టమైన లంచ్‌బాక్సు లు,బిస్కెట్లు,చాక్లెట్లు,స్టీల్‌వాటర్‌బాటిల్స్ , పెను ్నలు,నోట్‌బుక్స్ ను జిల్లా ఎస్పీ అందించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ఫాక్షన్ గ్రామమైన అల్లుగుండులో బాలల దినోత్స వం జరుపుకోవడం ఆనందంగా ఉందన్నారు.గ్రామంలో ప్రజలంతా గొడవలకు దిగకుండా ప్రశాంతంగా జీవనం సాగించాలని సూచించారు.ఉపాధ్యాయులు,తల్లితం డ్రులు విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దాలన్నారు. హాజరు శాతంను పెంచేలా చర్యలు తీసుకోవాలని ఉపాధ్యాయులను జిల్లా ఎస్పీ కోరారు.బాలల రక్షణ,హక్కుల కోసం పనిచేసే వివిధ విభాగాల సిబ్బంది,సమన్వయంతో పనిచేయాల న్నారు. బాల్యదశలోనే గుడ్‌టచ్,బ్యాడ్‌టచ్‌ల గురించి విద్యార్థులకు తెలియజేయాలన్నారు.దివంగత మాజీ ప్రధాని పండిట్ జవహార్‌లాల్ నెహ్రూ సేవలు



మరువలేనివన్నారు.విద్యార్థులతో చేయించిన సాంస్కృతిక పోటీలలో ప్రతిభ చూపిన వారికి జిల్లా ఎస్పీ బహుమతులు అందించారు.ఎమైనా సమస్యలుంటే చైల్డ్ హెల్ప్ లైన్ నెంబర్లు 1098,118,112,100లపై గ్రామాల్లో సంబంధిత శాఖల అధికారులు ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు.సిఐలు ప్రసాద్, అబ్దుల్‌గౌస్, వెల్దుర్తి సిఐ మధుసూధన్,ఎస్సై అశోక్, పాఠశాల అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## బాలికపై బలత్కారంకు పాల్పడిన సర్పంచ్ అరెస్ట్..

**- ముగ్గురిని అదుపులోకి తీసుకున్న పోలీసులు..**

**కోసిగి, నవంబరు 14, ప్రభాతవార్త**
బాలికపై బలత్కారంకు పాల్పడిన గ్రామ సర్పంచ్ ఉసేనితో పాటు మరో ఇద్దరిని అరెస్ట్ చేసినట్లు సిఐ మంజునాథ్ తెలిపారు..శుక్రవారం స్థానికపోలీసుస్టేషన్‌లో ఎస్ఐ చంద్రమోహన్, సిఐ మంజునాథ్‌లు అరెస్ట్ చేసిన నిందితులతో పాటు విలేకర్ల సమావేశంలో వెల్లడించారు..కోసిగి మండల పరిధిలోని కడదొడ్డి గ్రామానికి చెందిన ఓ బాలికను గ్రామ సర్పంచ్ ఉసేని అదే గ్రామానికి చెందిన బోయవినోద్, మజ్జిగ సూర్యనారాయణ అనే వ్యక్తులు అర్థరాత్రి వేళ ఇంట్లో ప్రవేశించి బలత్కారానికి పాల్పడినట్లు తెలిపారు.. కాగా బాలిక తల్లిదండ్రులు ఉపాదినిమిత్తం వేరే రాష్ట్రానికి వెళ్లగా తాతతో పాటు ఇంటి వద్దనే ఉంటోంది.. దీనిని పసికట్టిన గ్రామ సర్పంచ్ బాలికపై అత్యాచారానికి పాల్పడేందుకు ఇంటి బయట ఇద్దరిని ఉంచి లోపలికి వెళ్లిన సర్పంచ్ బాలికతో అసభ్యకరంగా ప్రవర్తించడంతో పాటు తనను పక్కకురావలని, బలవంతం చేయడం జరిగింది..కాగా బాలిక గట్టిగా అరవడంతో పాటు తాత నిద్రలేచి చూడగా



సర్పంచ్ ఉసేని, బోయ వినోద్,మజ్జిగ సూర్యనారాయణలు అక్కడి నుండి పారిపోయినట్లు తెలిపారు.. ఈ విషయాన్ని వలసకు వెళ్లిన తల్లిదండ్రులకు చెప్పగా వారు పోలీసుస్టేషన్‌కు వచ్చి ఫిర్యాదు చేసినట్లు సిఐ తెలిపారు..వీరు ఇచ్చిన ఫిర్యాదును స్వీకరించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేయడం జరిగిందన్నారు..
ఈ కేసును ప్రిస్టేజిగా తీసుకుని తన సిబ్బందితో మాటువేసి ఉరుకుంద ఈరన్న ద్వారం వద్ద తచ్చిలాడుతుండగా వారిపై దాడి చేసి ముగ్గురిని గురువారం రాత్రి అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు.. ఈ మేరకు అరెస్ట్ చేసిన ముగ్గురిని రిమాండ్‌కు పంపడంతో కోర్టు 14 రోజుల పాటు జైలు శిక్ష విధించినట్లు తెలిపారు..

## భైరవ గుండాల స్నానాల ఘాట్‌ను.. పరిశీలించిన డిఎస్పీ

**చాగలమర్రి, నవంబర్ 14, ప్రభాతవార్తః**
మండలంలోని చింతలచెరువు గ్రామ సమీపంలో ఉన్న భైరవ గుండాల ఆలయం వద్ద ఉన్న స్నానాల ఘాట్‌ను ఆళ్లగడ్డ డిఎస్పీ రవికుమార్ గురువారం పరిశీలించారు. శుక్రవారం కార్తీకపౌర్ణమి కావడంతో భైరవగుండాల వద్ద స్వామిని దర్శించుకునేందుకు భకు ్తలు అధిక సంఖ్యలో ముందు జాగ్రత్తగా పరిశీలించి అక్కడున్న పూజారికి కాశీనాయన భక్తుడు మునయ్యస్వామికి అక్కడ తీసుకోవాల్సి న జాగ్రత్తలపై పలు సూచనలు, సలహాలు చేశారు. ఈయన వెంట ఎస్ ఐ రమేష్‌రెడ్డి తదితరులు ఉన్నారు.



## గిరిజన ఆశ్రమ పాఠశాలలో.. ఇంగ్లీష్ ఉపాధ్యాయుల కొరత..?

: ముంచుకొస్తున్న పదవతరగతి పరీక్షలు

: విద్యాకాలం ముగుస్తున్న పట్టించుకోని అధికార యంత్రాంగం




**ఆత్మకూరు, నవంబర్14, ప్రభాతవార్త:**
గిరిజన ఆశ్రమ పాఠశాలలో చదివే విద్యార్థినీ, విద్యార్థులకు అన్ని పాఠ్యపుస్తకాలకు కావాల్సి న ఉపాధ్యాయులను నియమించాల్సి ఉంది. అయితే విద్యా సంవత్స రం ముగిసి పోయి వస్తున్న గిరిజన ఆశ్రమ పాఠశాలలో ఉపాధ్యాయుల కొరత నేటికి విద్యార్థులను వెంటాడుతునే ఉందని చెప్పవచ్చు. మరో మూడు నెలలో 10వతరగతి పరీక్షలు ముంచుకొస్తున్న తరుణంలో విద్యార్థులకు ఇంగ్లీష్ ఉపాధ్యాయురాలు లేక ఆ సబ్‌జెక్టు అలాగేఉండి పోతుందని చెప్పవచ్చు. గిరిజన ఆశ్రమ పాఠశాలలో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయుల పోస్టులను భర్తి చేయడంలో అధికార యంత్రాంగం నిర్లక్ష్య దోరణిగా వ్యవహరిస్తుందని చెప్పవచ్చు. నంద్యాల జిల్లా శ్రీశైలం నియోజకవర్గం ఆత్మకూరు మండల పరిధిలోని కొట్టాలచెరువు గిరిజన ఆశ్రమ పాఠశాలలో ఇంగ్లీష్ ఉపాధ్యాయురాలు లేక పదవతరగతి విద్యార్థులు అవస్థలు పడుతున్నట్లు సమాచారం. ఉపాధ్యాయుల కొరత లేకుండా గిరిజన ఆశ్రమ పాఠశాలలో ఖీళాగా ఉన్న పోస్టులను భర్తీ చేయాల్సి న బాధ్యత అధికారులపై ఉంది. ఇలాగే నిర్లక్ష్యం చేస్తే త్వరలో జరగబోయో 10వతరగతి పరీక్షలో విద్యార్థులు పేయిల్ అయ్యే పరిస్థితి నెలకొంది. ఇప్పటికైన జిల్లా విద్యాశాఖ అధికారులు ఐటిడిఏ అధికారులు గిరిజన ఆశ్రమ పాఠశాలకు సంబందించిన విద్యాశాఖ అధికారులు స్పందించి ఖాళీగా ఉన్న ఇంగ్లీష్ ఉపాధ్యాయులను నియమించాలని గిరిజన ఆశ్రమ పాఠశాల విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

## శ్రీమఠంలో ఘనంగా శుద్ద త్రయోదశి వేడుకలు

**మంత్రాలయం,నవంబర్ 14,ప్రభాతవార్త:**
ప్రసిద్ద పుణ్యక్షేత్రమైన మంత్రాలయం శ్రీ రాఘవేంద్రస్వామి మఠంలో కార్తీక శుద్ధత్రయోదశి వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి.శ్రీమఠం పీఠాధిపతి శ్రీ సుబుదేంద్ర తీర్థుల ఆధ్వర్యంలో ఈ వేడుకలు నిర్వహించారు.ఈ వేడుకల్లో భాగంగా పవిత్ర తుంగభద్ర నదిలో పీఠాధిపతి శ్రీ సుబుదేంద్రతీర్థులు దండోదకస్నానం చేశారు.అదేవిధంగా సంస్కృత పాఠశాల విధ్యార్థులను తుంగభద్ర నదీతీరంలోకి తీసుకెళ్ళి ఆధ్యాత్మిక విషయాలను తెలియజేశారు. తుంగభద్రనది పవిత్రతను వివరించారు.పవిత్ర తుంగభద్ర నదీస్నానం ఆచరించి విధ్యార్థులను ఆశీర్వదించారు.



## ప్రపంచ 2వ డయాబెటిస్ దేశంగా భారతదేశం

**నంద్యాల టెక్కె, 14 నవంబరు, ప్రభాతవార్త:** ప్రపంచవ్యాప్తంగా డయాబెటిస్ రోగుల సంఖ్య రోజురోజుకు పెరిగిపోతుందని ప్రపంచ 2వ డయాబెటిస్ దేశంగా భారతదేశంను ప్రకటించారని చక్కెర వ్యాధి నిపుణులు డా.హరినాథరెడ్డి తెలిపారు. ప్రపంచ డయాబెటిస్ దినంను పురస్కరించుకుని నంద్యాల ఐఎంఏ ఆధ్వర్యంలో రావూస్ మహిళా డిగ్రీ కళాశాలలో డయాబెటిస్ వ్యాధి గురించి విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. సదస్సులో డా.మధుసూదన్‌రావు, డా.హరినాథరెడ్డి, డా.విజైబాబులు మాట్లాడుతూ షుగర్ వ్యాధి రాకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని అందులో భాగంగా ప్రతి రోజు వ్యాయామంతో పాటు మితంగా తినడం, బరువు పెరగకుండా చూసుకోవడం, ప్రతి విషయానికి ఆందోళన చెందకుండా చూసుకోవడం వంటి జాగ్రత్తలు పాటించడం ద్వారా షుగర్ వ్యాధిని అదుపులో ఉంచుకోవచ్చన్నారు. కళాశాల ఛైర్మెన్ అప్పారావు మాట్లాడుతూ నంద్యాల వైద్యుల అసోసియేషన్ చేస్తున్న సేవా కార్యక్రమాలు అభినందనీయమని వారు చేస్తున్న సేవలను కొనియాడారు.

## 57వ జాతీయగ్రంథాలయ వారోత్సవాలు షురూ..

వెల్దుర్తి,నవంబర్14,ప్రభాతవార్త

స్థానిక వెల్దుర్తి శాఖాగ్రంథాలయంలో గ్రంథాలయ అభివృద్ధికమిటీ ఛైర్మెన్ తిరీవీధిసాయిప్రసాద్ ఆధ్వర్యంలో గురువారం 57వ గ్రంథాలయ వారోత్సవాలు ప్రారంభించారు.నెహ్రూజయంతిని పురస్కరించుకొని నిర్వహించే బాలలదినోత్సవంను విద్యార్థులతో జరుపుకున్నారు.భారత తొలి ప్రధాని జవహార్‌లాల్ నెహ్రూ చిత్రపటానికి సాయిప్రసాద్ గ్రంథాలయాధికారిణి కవితబాయి,హెల్పింగ్‌హ్యాండ్స్ సొసైటీ అధ్యక్షులు వి.యం.హరిసింహానాయుడుతో కలిసి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా సాయిప్రసాద్ మాట్లాడుతూ నెహ్రూ దేశానికి చేసిన సేవలను విద్యార్థులకు వివరించారు.ఈ గ్రంథాలయ వారోత్సవాలు ఈనెల 14 నుంచి 20వతేదివరకు నిర్వహిస్తున్నామన్నారు.విద్యార్థులు గ్రంథాలయాలకు వచ్చి విజ్ఞానాన్ని పెంచుకోవాలని ఆయన సూచించారు.తల్లితండ్రులను,గురువులను గౌరవించాలన్నారు.అనంతరం విద్యార్థులకు బిస్కెట్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో గ్రంథాలయ అభివృద్ధికమిటీ ఛైర్మెన్ తిరీవీధిసాయిప్రసాద్,గ్రంథాలయాధికారిణి కవితబాయి,హెల్పింగ్‌హ్యాండ్స్ సొసైటీ అధ్యక్షులు వి.యం.హరిసింహానాయుడు,మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఖాదర్‌బాష,ఉపాధ్యాయులు అల్లబకాష్,రఘు,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## క్యాన్సర్ పరీక్షలు

**వెల్దుర్తి,నవంబర్14,ప్రభాతవార్త :** మండల పరిధిలోని గోవర్ధనగిరి పిహెచ్‌సి పరిధిలోని గోవర్ధనగిరి,బింగిదొడ్డి,మదార్‌పురం,లక్ష్మీనగరం,శ్రీరంగాపురం,క్రిష్ణగిరి మండలంలోని తొగర్చేడు, టి.గోకులపాడు సచివాలయాలలో గురువారం ప్రజలందరికి క్యాన్సర్ పరీక్షలు చేశారు.వైద్యాధికారులు డాక్టర్ నవీన్‌కుమార్,డాక్టర్.శ్రీధర్‌రెడ్డిల ఆధ్వర్యంలో ఆరోగ్యసిబ్బంది అందరికి క్యాన్సర్ పరీక్షలు క్యాన్సర్‌పై విజయం స్క్రీనింగ్‌తో సాధ్యం అవి కార్యక్రమంపై ఇంటివద్దనే 18 సంవత్సరాలు దాటిన ప్రతి పౌరునికి ఉచితంగా పరీక్షలు చేయబడును అని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సిహెచ్‌ఓ డాక్టర్ ఎస్.భాగ్యలక్ష్మీ,ఎం.నాగలక్ష్మీ,ఎంఎల్‌హెచ్‌పిఎస్‌లు,ఏఎన్‌ఎంలు,ఆశాకార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అనుమతి పొందిన ఎరువులు, పురుగుమందులను మాత్రమే విక్రయించాలి

– జిల్లా వ్యవసాయ అధికారి మురళీకృష్ణ

**నంద్యాల టెక్కె, 14 నవంబరు, ప్రభాతవార్త:** వ్యవసాయ శాఖ అనుమతి పొందిన ఎరువులు, మందులను దుకాణ యజమానులు విక్రయించాలని నంద్యాల జిల్లా వ్యవసాయ అధికారి వై.వీ.మురళీకృష్ణ ఆదేశించారు. నంద్యాల మండలంలో గురువారం పురుగులు, పురుగు మందుల దుకాణాలను మండల వ్యవసాయ అధికారి ఇ.ప్రసాదరావుతో కలిసి డీఏఓ మురళీకృష్ణ ఆకస్మికంగా తనిఖీ చేశారు. తనిఖీలో భాగంగా శ్రీ నంది ఏజెన్సీస్, గోళ్ల వెంకటనారాయణ శెట్టి దుకాణాలలో పలు పత్రాలు, స్టాక్ రిజిస్టర్లు, బిల్‌బుక్స్, నిల్వలను పరిశీలించారు. ఈ సందర్భంగా డీఏఓ మురళీకృష్ణ మాట్లాడుతూ దుకాణదారులు స్టాక్ వివరాలను ఎప్పటికప్పుడు తెలిసే విధంగా బోర్డుపై నమోదు చేయాలని, స్టాక్ నిల్వలు, గ్రౌండ్ నిల్వలు ఒకే విధంగా ఉండేలా చూసుకోవాలన్నారు. నిర్ణయించిన ధరకు మాత్రమే విక్రయించాలని, విక్రయించిన మందుల సమాచారం బిల్లు రశీదుపై నమోదు చేసిన అమ్మాలని సూచించారు. లైసెన్స్ కల్గిన డీలర్లు తమ లావాదేవీల వివరాలను జిల్లా వ్యవసాయ అధికారికి సమర్పించాలని, పురుగుల మందు చట్టం 1968 ప్రకారం వ్యాపారం చేసుకోవాలని లేకుంటే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.

## వెల్దుర్తిలో ఘనంగా బాలల దినోత్సవం

– ప్రభుత్వ,ప్రైవేట్ పాఠశాలల్లో నెహ్రూ జయంతి వేడుకలు

**వెల్దుర్తి,నవంబర్14,ప్రభాతవార్త :** వెల్దుర్తి మండలంలోని ప్రభుత్వ,ప్రైవేట్ పాఠశాలలో భారత తొలి ప్రధాని జవహార్‌లాల్ నెహ్రూ జయంతిని పురస్కరించుకొని ప్రభుత్వ,ప్రైవేట్ పాఠశాలల్లో బాలల దినోత్సవం గురువారం ఘనంగా జరుపుకున్నారు.పట్టణంలోని శర్మాస్ యుపి స్కూల్, శ్రీవిద్యానికేతన్,శ్రీశారదవిద్యానికేతన్,శ్రీసత్యసాయి ఇంగ్లీష్ మీడియం,పద్మవిద్యావికాస్ పాఠశాలల్లో బాలల దినోత్సవాన్ని జరుపుకున్నారు.శర్మాస్ యుపి పాఠశాలలో రంగమ్మ మేడం ఆధ్వర్యంలో ముందుగా నెహ్రూ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.అనంతరం ఎల్‌కెజి నుంచి 5వ తరగతి విద్యార్థులచే చేయించిన సాంస్కృతిక కార్యక్రమాలు విద్యార్థుల తల్లితండ్రులను అలరించాయి.ఎస్ఏ1–ఎస్ఏ–2,నీట్ ప్రయిటింగ్,చదువులో రాణించిన వారికి,సాంస్కృతిక కార్యక్రమాల్లో ప్రతిభ చూపిన వారికి బహుమతులు,ప్రశంసాపత్రాలు అందించారు.అనంతరం మిఠాయిలు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల నిర్వాహకులు రంగమ్మమేడం,శిల్ప,దుర్గ,హరినాథ్, జలప్రతాప్,కాత్యాయిని,రమణయాదవ్,గఫూర్,బడేసాహెబ్,విద్యార్థులు,తల్లితండ్రులు పాల్గొన్నారు.

## ఇండస్ట్రియల్ విజిట్ చేసిన ఆదోని నెహ్రూ పురపాలక ఉన్నత విద్యార్థులు

**ఆదోనిలీగల్, నవంబర్14, ప్రభాతవార్త;** బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ (బీఐఎస్) విజయవాడ బ్రాంచి వారి ఆధ్వర్యంలో స్థానిక నెహ్రూ స్మారక పురపాలక ఉన్నత పాఠశాల విద్యార్థినీ, విద్యార్థులు ఇండస్ట్రియల్ విజిట్‌లో భాగంగా మాధవరం సమీపంలోని మారుతి ఇస్పాత్ ఎనర్జీ ప్రయివేట్ లిమిటెడ్ కంపెనీని సందర్శించారు. బీఐఎస్ (భారతీయ ప్రమాణాల సంస్థ, న్యూఢిల్లీ) వారి ఆధ్వర్యంలో పాఠశాలలో ఏర్పాటు చేసిన స్టాండర్స్ క్లబ్ (ఐడీ 6633) విద్యార్థుల, విద్యార్థులకు క్లబ్ శిక్షకులు సుధాకర్ బాబు ఆధ్వర్యంలో కార్యక్రమం చేపట్టారు. వివిధ ఖనిజాల నుంచి ఐరన్ తయారు చేసేవిధానం దాని ప్రమానాలు పరీక్షించే విధానాన్ని కంపెనీ ప్రతినిధులు వివరించారు. అంతకముందు రెండు బస్సుల్లో బయలుదేరిన విద్యార్థులకు పాఠశాల హెచ్‌ఎం హలీంసిద్దిఖీ జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బీఐఎస్ ప్రతినిధులు ముఖేష్, మారుతి ఇస్పాత్ కంపెనీ మేనేజర్ రాజు, ఉపాధ్యాయులు కళ్యాణి, సువేద, శ్యామల, శ్వేతభాయి పాల్గొన్నారు.

## ఘనంగా గ్రంథాలయ వారోత్సవ వేడుకలు ప్రారంభం

– గ్రంథాలయాల సేవలను ప్రతిఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలి : ఎంఈఓ రాజేంద్రప్రసాద్

**ఆదోనిలీగల్, నవంబర్14, ప్రభాతవార్త;** ఆదోని గ్రంథాలయంలో 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు గురువారం ఘనంగా ప్రారంభించారు. గ్రంథాలయ అధికారిణి సుజాత ఆధ్వర్యంలో స్థానిక ఎంఈఓలు రాజేంద్రప్రసాద్, శ్రీనివాసులు భారతదేశ తొలి ప్రధానమంత్రి నవభారత నిర్మాత పండిట్ జవహార్‌లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ గ్రంథాలయాలను ప్రతిఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. విద్యార్థులకు పుస్తక పఠనంపై ఆసక్తి పెంచాలన్నారు. గ్రంథాలయాలకు వచ్చేలా ప్రోత్సహించాలని తెలిపారు. మండలకేంద్రాల్లో గ్రంథాలయాలు ఉండడం ఎంతో అవసరమన్నారు. ఈ కేంద్రాలకు విద్యార్థులు క్రమం తప్పకుండా వస్తే పోటీ పరీక్షలు, ఇతర సమాచారం లభిస్తుందన్నారు. గ్రంథాలయాల సేవలను ప్రతిఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం దేశం సత్యనారాయణరెడ్డిని సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఎంఈఓ శ్రీనివాసులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## క్యాన్సర్ పరీక్షలు చేయించుకోండి

**బనగానపల్లె, నవంబర్14, ప్రభాతవార్త:** బనగానపల్లె మండలం టంగుటూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని బనగానపల్లె పట్టణం 5వ సచివాలయం నందు క్యాన్సర్ స్క్రీనింగ్ ప్రారంభించడం జరిగిందని టంగుటూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు శివశంకరుడు, ఎంపీహెచ్‌ఈవో నల్లగట్ల వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 18 సంవత్సరాలు పైబడిన వారందరు మగ, ఆడ అనే లింగబేధం లేకుండా ప్రతిఒక్కరు క్యాన్సర్ స్క్రీనింగ్ చేయించుకోవాలని వారు తెలిపారు. ముఖ్యంగా జీవన శైలి మార్పుల వల్ల బీపీ, షుగర్, ఒబేసిటి మరియు దీర్ఘకాలిక వ్యాధులు ఉన్నావారందరూ స్క్రీనింగ్ చేయించుకోవాలన్నారు. గురువారం ఇంటింటికి తిరిగి సర్వే చేయడమైందని వారు తెలిపారు. ఈ కార్య క్రమంలో హెల్త్ సూపర్‌వైజర్ అయ్యమ్మ, హెల్త్ ఎడ్యుకేటర్ సరస్వతి, ఎంఎల్‌హెచ్‌పీ రమేష్, ఆరోగ్య కార్యకర్తలు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

## బీసీ రాజారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన బనగానపల్లె పట్టణ సీఐ

**బనగానపల్లెరూరల్, నవంబర్14, ప్రభాతవార్త:** బనగానపల్లె గ్రామ పంచాయతీ మాజీ సర్పంచ్ బీసీ రాజారెడ్డిని బనగానపల్లె పట్టణ నూతన సీఐగా బాధ్యతలు చేపట్టిన ప్రవీణ్ కుమార్ మర్యాదపూర్వకంగా కలిసి మొక్కను అందజేశారు. మాజీ సర్పంచ్ బీసీ రాజారెడ్డి మాట్లాడుతూ ప్రజల ప్రశాంతతకు, స్వేచ్ఛకు, శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వారి పై కఠినంగా వ్యవహరించాలని అదే విధంగా పట్టణ ప్రజలకు ట్రాఫిక్ సమస్యలు లేకుండా చూడాలని ఆయన సూచించారు.

## వర్షం కంది పంటకు కీడు శనగ పంటకు మేలు

**కొలిమిగుండ్ల, నవంబర్14, ప్రభాతవార్త:** కొలిమిగుండ్ల మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో కంది పంట విస్తారంగా సాగు చేశారు. అదే విధంగా శనగ పంటను కూడా అధిక విస్తీర్ణంలో రైతులు సాగు చేశారు. అల్పపీడన ప్రభావం చేత వర్షం పడితే కంది పంట సాగు చేసుకున్న రైతులు పంట దెబ్బతింటుందని రైతులు ఆవేదన చెందుతున్నారు. అదే విధంగా మండలంలో శనగ పంటను సాగు చేసిన రైతులు ఈ అల్పపీడన ప్రభావంతో వర్షం పడితే శనగ పంట అధిక దిగుబడి వస్తుందని శనగ పంట వేసిన రైతులు తెలియజేస్తున్నారు. కాని ఆ వరుణదేవుడు ఎవరి వైపు మొగ్గు చూపుతారో రైతులు ఎదురు చూస్తున్న విషయం విధితమే.

## గోనెగండ్ల పాఠశాలకు క్రీడా సామాగ్రిని అందజేసిన రాయలసీమ రిటైర్డ్ ఐజీ

గోనెగండ్ల నవంబరు 14 ప్రభాతవార్త

మండల కేంద్రమైన గోనెగండ్లలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు రాయలసీమ రిటైర్డ్ ఐజీ ఇక్బాల్ గురువారం క్రీడాసామాగ్రిని విద్యార్థులకు కోసం అందజేసినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాగభూషణం,పంచాయతీ కార్యదర్శి సతీష్ తెలిపారు.రిటైర్డ్ ఐజీ ఇక్బాల్ విద్యార్థులకు అందజేశారు.ఫుట్,త్రోపాల్,వాలీబాల్,బ్యాస్‌కెట్,బాల్,బ్యాట్‌మెంటేన్‌లకు సంబందించిన క్రీడాసామాగ్రిని వారు చూపించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత నెలలో రిటైర్డ్ ఐజీ ఇక్బాల్ పాఠశాలను సందర్శించినప్పుడు పాఠశాలలో విద్యార్థులు క్రీడా సామాగ్రి లేదని పాఠశాల సిబ్బంది ఆయన దృష్టికి తీసుకువెళ్లింది.తీంతో ఆయన స్వంతడబ్బులతో క్రీడా సామాగ్రిని కొని గురువారం ఎమ్మిగనూరు కు వెలుతూ దారిలో పాఠశాల సిబ్బందికి సామాగ్రిని ఇచ్చి వెళ్లారని వారు తెలిపారు.ఈ క్రీడా సామాగ్రి విద్యార్థులకు ఎంతో ఉపయోగ పడుతుందని వారన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది,సచివాలయ సిబ్బంది విరుపాక్షి,అనిల్ పాల్గొన్నారు.

## దేశానికి ఆదర్శం జవహార్‌లాల్ నెహ్రూ...

– శ్రీ రాజరాజేశ్వరి ఉన్నత పాఠశాలలో బాలల దినోత్సవ వేడుకలు

**గడివేముల, నవంబర్14, ప్రభాతవార్త;** దేశానికి ఆదర్శం మాజీ ప్రధాని జవహార్‌లాల్ నెహ్రూ అని పాఠశాల కరస్పాండెంట్ ఎం.రామేశ్వరరావు పేర్కొన్నారు. ఈ మేరకు మండలంలోని శ్రీ రాజరాజేశ్వరి ఉన్నత పాఠశాలలో బాలల దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాఠశాల కరస్పాండెంట్ ఎం.రామేశ్వరరావు, పాఠశాల ఏఓ ఎంబీఎన్ రాఘవేంద్రరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎం.రామేశ్వరరావు మాట్లాడుతూ మాజీ ప్రధాని నెహ్రూ భారతదేశ తొలి ప్రదాని అని చెప్పారు. ఆయన గొప్ప రాజకీయవేత్త, సమర్థుడైన పరిపాలకుడు, తత్వవేత్త, అద్భుత రచయిత, మానవతావాది, తిరుగులేని దేశభక్తుడు అని ఆయన సేవలను కొనియాడారు. భారతీయ సంస్కృతి, సంప్రదాయాల పట్ల ఎంతో అభిరుచి, గౌరవం కలవాడన్నారు. అలాంటి గొప్ప వ్యక్తి జయంతిని బాలల దినోత్సవంగా జరుపుకుంటామన్నారు. అనంతరం పాఠశాల ఏఓ ఎంబీఎన్ రాఘవేంద్రరావు మాట్లాడుతూ నెహ్రూ చెప్పిన మాటలు పిల్లలు సమాజానికి పునాదుల వంటివారన్నారు. దేశ భవిష్యత్ వారిపైనే ఆధారపడి ఉందన్నారు. సమయానికి కొలమానం సంవత్సరాలు గడిచిపోవడం కాదు, కానీ ఆ కాలంలో మనం ఏం చేశాం, ఎలా ఉన్నాం ఏం సాధించామన్నది ముఖ్యమన్నారు. మనం చేసే పనిని ఇష్టపడితే ఫలితం మనం అనుకున్న దానికంటే వంద రెట్లు లభిస్తుందన్నారు. వ్యాసరచన, వక్తృత్వపు, ఆటల పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను ప్రదానం చేశారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## శారీరక శ్రమ, జీవన శైలి మార్పులతో డయాబిటిస్‌ను అదుపులో ఉంచుకోవచ్చు

**కర్నూలు హాస్పిటల్, నవంబర్ 14,ప్రభాతవార్త:** శారీరక శ్రమ, జీవనశైలి మార్పులతో డయాబిటిస్‌ను అదుపులో వుంచుకోవచ్చని అడిషనల్ డైరెక్టర్ అఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ కళాశాల ప్రిన్సిపాల్ డా.చిట్టి నరసమ్మ అన్నారు. గురువారం నవంబర్ 14 ప్రపంచ డయాబెటిస్ దినోత్సవం సందర్భంగా మెడికల్ కళాశాలలో ఎండోక్రోనాలజి విభాగం ఆధ్వర్యంలో హెచ్ఓడి అండ్ ప్రొఫెసర్ డా.శ్రీనివాసులు అధ్యక్షతన నర్సులకు డయాబెటిస్ అవగాహనపై నిరంతర వైద్య విద్య (సిఎంఇ)ని నిర్వహించడం జరిగింది. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ఆధునిక ప్రపచంలో ఒత్తిడి పెరిగిపోయిందని శారీరక శ్రమ తగ్గిందని ఆహార అలవాట్లు మారిపోయాయని అందువల్ల ఆరోగ్యంగా ఉండాలంటే జీవనశైలిలో మార్పులు తప్పవన్నారు. ఆసుపత్రి సూపరింటెండెంట్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ డయాబెటిస్ రోగుల సంరక్షణలో నర్సింగ్ సేవలు కూడ ముఖ్యమని రోగులకు డయాబెటిక్ కేర్ గురించి వివరించాలని వారి సేవల విషయంలో వ్యాధిపై పూర్తి అవగాహన కలిగి ఉండాలన్నారు. హెచ్ఓడి డా.శ్రీనివాసులు మాట్లాడుతూ డయాబెటిస్‌కు ప్రతిస్థాయిలో మందులు అందుబాటులో ఉన్నాయని అయితే రోగులు క్రమం తప్పకుండా మందులు వాడి షుగర్ పరీక్షలు తప్పనిసరిగా చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో అసోసియేట్ ప్రొఫెసర్ డా.రాధారాణి, డిపార్టుమెంట్ సిబ్బంది నర్సింగ్ సూపరింటెండెంట్ గ్రేడ్–1 సావిత్రీ బాయి, విద్యార్థులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

## 24న బలిజ సంఘీయుల కార్తీక వనభోజనం

– ఆర్అండ్‌బీ శాఖ మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డిని ఆహ్వానించిన సంఘం నాయకులు

**బనగానపల్లె, నవంబర్14, ప్రభాతవార్త:** పవిత్ర కార్తీక మాసోత్సవంలో భాగంగా ఈనెల 24వ తేదిన మండలస్థాయిలో కార్తీక వనభోజన కార్యక్రమం నిర్వహిస్తున్నామని బనగానపల్లె మండలస్థాయి బలిజ సంఘీయులు తెలిపారు. ఈ మేరకు బనగానపల్లె ఎమ్మెల్యే, ఆర్అండ్‌బీ శాఖ మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డిని ఆహ్వానిస్తూ గురువారం సాయంత్రం స్థానిక మంత్రి నివాసంలో మంత్రివర్యులు బీసీ జనార్దన్‌రెడ్డి సతీమణి బీసీ ఇందిరారెడ్డిని కలిసి తమ ఆహ్వానాన్ని మన్నించి స్థానిక కాశయ్య తోటలో నిర్వహించే కార్తీక వన భోజన కార్యక్రమానికి రావాలిసిందిగా వారు కోరారు. ఈ సందర్భంగా మంత్రి సతీమణి బీసీ ఇందిరారెడ్డి మాట్లాడుతూ కార్తీక వనభోజన కార్యక్రమంలో తాము తప్పకుండా పాల్గొంటామన్నారు. అయితే వనభోజన విందులో ప్లాస్టిక్ గ్లాస్‌లు, కవర్లు ఉపయోగించకుండా పేపర్ గ్లాస్‌లు ఉపయోగించాలన్నారు. ప్లాస్టిక్ కవర్లు, గ్లాస్‌ల వినియోగం వల్ల ఎదురయ్యే దుష్ఫలితాలను వివరిస్తూ భవిష్యత్తులో ప్రతిఒక్కరు ప్లాస్టిక్ రహిత సమాజం కోసం కంకణం కట్టుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మండలస్థాయిలో వివిధ గ్రామాల నుండి వచ్చిన బలిజ సంఘీయులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు

**కోడుమూరు,నవంబర్ 14, ప్రభాతవార్త :** కోడుమూరు మండలంలోని ఆయా గ్రామాలల్లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు,ప్రాథమిక,ప్రైవేట్ విద్యా సంస్థలల్లో శుక్రవారం బాలల దినోత్సవ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. స్థానిక నాగార్జున విద్యానికేతన్ పాఠశాలల్లో బాలల దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ముందుగా పాఠశాలల్లో చాచా నెహ్రూ చిత్ర పటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ వేడుకలను పురస్కరించుకొని నిర్వహించిన ఆటల పోటీలల్లో గెలుపొందిన విద్యార్థులుకు ప్రోత్సాహక బహుమతులను అందజేశారు. అనంతరం పాఠశాల విద్యార్థినులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతో అలరించాయి. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో పాఠశాల డైరెక్టర్ నాగార్జున యాదవ్ మాట్లాడుతూ బాలల దినోత్సవ ఆవశ్యకతను గూర్చి వివరించారు. నేటి బాలలే రేపటి పౌరవులన్నారు. యువతతోనే దేశాభివృద్ధి సాధ్యమవుతోందని, అందుకే ఈ బాల్య జీవితాలను పిల్లలందరూ మంచి క్రమి శిక్షణతో విద్యను అభ్యషించి ఉన్నత శిఖరాలను అధిరోదించాలని ఆయన ఆశాబావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల అద్యాపక బృందం సురేంద్రరెడ్డి,వెంకటరమణ,మధు,నరేంద్ర,విష్ణు తదితరులు పాల్గొన్నారు.

## రవీంద్రభారతి పాఠశాలలో బాలల దినోత్సవ వేడుకలు

**గడివేముల, నవంబర్ 14, ప్రభాతవార్త;** స్థానిక శ్రీ రవీంద్రభారతి పాఠశాలలో బాలల దినోత్సవాన్ని పురస్కరించుకుని యాజమాన్యం వారి ఆధ్వర్యంలో బాలల దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. నెహ్రూ విశిష్టతలు, దేశానికి చేసిన సేవలను గుర్తు చేశారు. అనంతరం బాలల దినోత్సవం సందర్భంగా పాఠశాలలో నిర్వహించిన వివిధ ఆటల పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను ప్రదానం చేశారు. విద్యార్థులు చేపట్టిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం సుబ్బరాయుడు, రాఘవేంద్ర, వ్యాయామ ఉపాధ్యాయులు సిద్ధార్థరాజ్, హెచ్ఎం వంశీకృష్ణ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఉచిత క్యాన్సర్ పరీక్షలను సద్వినియోగం చేసుకోవాలి

**కోడుమూరు,నవంబర్ 14, ప్రభాతవార్త :** అసంక్రమిత వ్యాధుల నియంత్రణ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం నుంచి 18 సంవత్సరాలు నిండిన వారందరికీ నిర్వహిస్తున్న ఉచిత క్యాన్సర్ పరీక్షలను సద్వినియోగం చేసుకోవాలని కోడుమూరు మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ బొమ్మసాని భాగ్యరత్న సూచించారు. స్థానిక గ్రామ పంచాయతీ కార్యాలయం దగ్గర ఆరోగ్య సిబ్బంది నిర్వహించిన వైద్య శిబిరంను పరిశీలించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ మారుతున్న జీవన శైలి, తీసుకుంటున్న ఆహార అలవాట్ల వల్ల వచ్చే వ్యాధుల నుంచి అప్రమత్తం లేక పోవడంతో అనేక ధీర్ఘకాలిక రోగాల బారిన పడుతున్నారన్నారని విచారం వ్యక్తం చేశారు. ఇటీవల కాలంలో రోగాల పట్ల ఎవరికీ వారు అలసత్వం వహించడం వల్ల షుగర్,బి.పి,రొమ్ము క్యాన్సర్స్ వంటి వాధుల బారిన పడుతున్నారన్నారు. అలాగే వైద్యాధికారి శ్రీమంత్ మాదన్న మాట్లాడుతూ ఈ వ్యాధులపై పట్టణంలో 18 ఏళ్ల దాటిన వారందరికీ కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ ఆరోగ్య కార్యకర్తలతో పాటు ఆశా వర్కర్లు బృందాలుగా ఏర్పడి ఇంటింటికీ తిరిగి ఉచితంగా క్యాన్సర్ వ్యాది పరీక్షలను నిర్వహిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిటీసీ సభ్యులు అనురాధమ్మ,సామాజిక కార్యకర్త ఆంద్రయ్య,ఆరోగ్య విస్తరణ అధికారి నరసప్ప,హెల్త్ సూపర్ వైజర్స్ కె.కమాల్ సాహెబ్,ఉమాబాయి,ఆశాకార్యకర్తలు పాల్గొన్నారు.

## రీసర్వే పొలాల్లో రాళ్లపై ఉన్న బొమ్మలను తొలగించండి

కోవెలకుంట్ల, నవంబరు 14,ప్రభాతవార్త

రైతుల పొలాల్లో ఉన్నన రీ సర్వేలోరాళ్లపై ఉన్న బొమ్మలను వెంటనే తొలగించాలని అర్డిఓ అదేశాలు జారీ చేశారు. గురువారము అర్డిఓ కోవెలకుంట్ల రెవెన్యూ కార్యాలయంలో విఆర్ఓలతో సమీక్ష సమావేషము నిర్వహించారు. ఈసందర్భముగా అయన మాట్లాడుతూ ప్రజా సమస్యల వేదికలో వచ్చిన అర్జిలను వెంటనే సరిస్కరించాలన్నారు. వాటిపై ప్రత్యేక శ్రద్ధపెట్టాలని చెప్పారు. ఎపియసప్‌విఎ లో వచ్చే అర్జీలను సత్వరమే పరిస్కారించాలని చెప్పారు. అలాగే రీసర్వేలో వచ్చిన అర్జీలను కూడా సత్వరమే పరిస్కరించాలని చెప్పారు.ముఖ్యగాం రైతుల పొలాల్లో ఉన్న రీసర్వే రాళ్లపై ఉన్నటు వంటి పేర్లను పోటోలను వెంటనే తొలగించాలని ప్రభుత్వం అదేశించిందని చెప్పారు. కావున వాటిని తొలగించాలని చెప్పారు. తహాశీలుదారు ప్రవీన్ కుమారరెడ్డి విఆర్ఓలు తదితరులు పాల్గొన్నారు.

## వర్మీకంపోస్టుతో పంచాయతీ ఆదాయిన్ని పెంచాలి

**గోనెగండ్ల నవంబరు 14 ప్రభాతవార్త :** అక్టోబరు నెల 2వ తేది నుంచి ప్రతి రోజు తప్పని సరిగా ప్రతి గ్రామ పంచాయతీలో వర్మీకంపోస్టును తయారు చేయాలని దాంతో పంచాయతీలకు ఆదాయం పెంచాలని ఈవోఆర్డీ అనంతశయన అన్నారు.గురువారం మండల కేంద్రమైన గోనెగండ్లలోని చెత్త సంపద కేంద్రంను ఆయన పరిశీలించారు.రోజుకు ఎంత చెత్త సేకరిస్తున్నారని దాంతో ఎంత వర్మీకంపోస్టు ఎరువును తయారు చేస్తున్నారని కార్యదర్శి సతీష్‌ను అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమాన్నికి ప్రతి పంచాయతీ అధికారులు పాటించాలని కోరారు.వర్మీకంపోస్టును తయారు చేసి రైతులకు అమ్మకాలు జరిపి పంచాయతీలకు ఆదాయాన్ని తీసుకురావాలని సూచించారు.ఎంత మంది సిబ్బంది ఉన్నారు.ఎలా పనిచేస్తున్నారు.పనిలో అజాగ్రత్తగా ఉండరాదని సూచించారు.గ్రామాలలో తాగునీటి సమస్య వీదిదీపాలు సమస్య లేకుండా చుసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో కార్యదర్శి సతీష్,మలాంగ్,సుబాన్,అనిల్ పాల్గొన్నారు.

## వైద్యపరీక్షలతో క్యాన్సర్ మహమ్మారి కట్టడి

**కొత్తపల్లి, నవంబర్ 14, ప్రభాతవార్త:** గ్రామాల్లో నివసిస్తున్న ప్రజలకు వైద్యపరీక్షలతోనే క్యాన్సర్ మహమ్మారీ లక్షణాలను గుర్తిస్తే వ్యాది నిర్మూలనకు సులభం అవుతుందని కొత్తపల్లి వైద్యాధికారి దీపా నాగవేణి సూచించారు. గురువారం కొత్తపల్లి మండలంలోని గువ్వలకుంట్ల గ్రామంలో ప్రారంభమయిన క్యాన్సర్‌నిర్ధారణ సర్వేపనులు పరిశీలించి తగు సూచనలు వివరించారు.అనంతరం వారు మాట్లాడుతూ గ్రామాల్లో వున్న ప్రతిఒక్కరికి క్యాన్సర్ నిర్ధారణ పరీక్షలు తప్పనిసరిగా చేయాలన్నారు. ముందుగా క్యాన్సర్ నిర్ధారణ పరీక్షలు చేయడం వల్ల వ్యాధిని గుర్తిస్తే నిర్మూలనకు సులభతరం అవుతుందన్నారు. 18 సంవత్సరాలు పైబడిన వారు క్యాన్సర్‌పరీక్షలు చేయించుకోవాలి. ప్రతి ఇంటిలో సర్వే చేస్తున్నప్పుడు ఆహారపు అలవాట్లు దినచర్య వ్యక్తులకు గతంలో వ్యాదుల గురించి అన్‌లైన్‌లో నమోదు చేయడం జరుగుతుందనా్నరు. ఈక్యాన్సర్ సర్వేను గ్రామంలో హెల్త్ అసిస్టెంట్, ఎంఎల్‌హెచ్‌పి, ఆశా వర్కర్ కలిసి సంయుక్తంగా సర్వే చేయడం జరుగుతుందన్నారు. ప్రతి రోజు గ్రామంలో ఐదు గృహాలకు ఈసర్వే చేయడంజరుగుతుందన్నారు. సర్వే చేస్తున్న అధికారులు సర్వే ప్రమాణాలు పాటించి సర్వేను పకడ్బందిగా చేయాలన్నారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ గుర్రప్ప, దేవకరుణమ్మ, టిబి సూపర్‌వైజర్ చెరుకు రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ పంచాయితీ అభివృద్ధి ప్రణాళికపై మండలస్థాయి శిక్షణ కార్యక్రమం

**వెలుగోడు, నవంబర్ 13, ప్రభాతవార్త:** గ్రామ పంచాయితీ అభివృద్ధి ప్రణాళిక–2025–26పై ఒక రోజు మండలస్థాయి శిక్షణ కార్యక్రమం మండల ప్రజా పరిషత్ భవనం నందు బుధవారం ఎంపీడిఓ పి మదుసూధన్‌రెడ్డి, గంధం మురారి విస్తరణాధికారి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. కార్యక్రమంలో మండలంలోని జడ్పీటిసి సభ్యులు,ఎంపిటిసి సభ్యులు, సర్పంచ్‌లు, పంచాయితీ కార్యదర్శులు, డిజిటల్ అసిస్టెంట్‌లు, గ్రామైక్యసంఘం లీడర్లు, మండలస్థాయి అధికారులు, మండల ప్రజాపరిషత్ కార్యాలయ సిబ్బంది పాల్గొని శిక్షణలో పలు విషయాల గురించి తెలుసుకున్నారు.

## నెహ్రూనగర్ ఎంపిపి స్కూల్‌లో అలరించిన చిన్నారుల నృత్య ప్రదర్శ

**పగిడ్యాల, నవంబరు 14,ప్రభాతవార్త :** పగిడ్యాల మండలం నెహ్రూనగర్ ఎంపిపి పాఠశాలలో గురువారం బాలల దినోత్సవం సందర్భంగా నిర్వహించిన బాలికల సాంస్కృతిక, నృత్య ప్రదర్శన అకట్టుకున్నాయి. ఫ్యాషన్ షో ఆకట్టటకుండి. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయురాలు, అంగన్‌వాడీ టీచర్ బాలికల
తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఇంటర్ స్కూల్ బ్యాండ్ పోటీలు ఘనంగా ప్రారంభం

**కర్నూలు విద్య, నవంబర్ 14, ప్రభాతవార్త:**




మాంటిసోరి ఇండస్ పాఠశాల యందు గురువారం ఆంధ్రప్రదేశ్ ఇంటర్ స్కూల్ బ్యాండ్ పోటీలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈపోటీలకు ముఖ్యఅతిథులుగా రీజినల్ జాయింట్ డైరెక్టర్ కె సామ్యూల్ విచ్చేసి గౌరవ వందనం స్వీకరించారు. విశిష్ట అతిథులుగా కర్నూలు జిల్లా విద్యాశాఖాధికారి ఎస్ శామ్యూల్ పాల్ హాజరయ్యారు. కార్యక్రమంలో డిఎస్పీ మహబూబ్ బాషా, రిజినల్ ఇన్‌స్పెక్టర్ అఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ రామకృష్ణ, రాష్ట్ర స్కూల్ గేమ్స్ కార్యదర్శి భానుమూర్తి రాజులు పాల్గొన్నారు. మాంటిసోరి సంస్థల డైరెక్టర్ కెఎన్‌వి రాజశేఖర్ కళాకారులకు, అతిథులకు మంచి వసతి, భోజన సదుపాయాలు కల్పించారు. పోటీల్లో బాయ్స్‌పైప్ బ్యాండ్ విభాగంలో మొదటి బహుమతి ఏపీఎస్‌డబ్ల్యూ ఆర్ఎస్ పాఠశాల సాధించుకోగా, రెండవ బహుమతి మాటే ఇంగ్లీషు మీడియం స్కూల్ సాధించుకుంది. బాయ్స్ బాస్ బ్యాండ్ విభాగంలో మొదటి బహుమతి మాంటిసోరి ఇండస్ స్కూల్ సాధించుకోగా, రెండవ బహుమతి వెరిటాస్ సినక్ స్కూల్ సాధించుకుంది. బాలికల పైప్ బ్యాండ్ విభాగంలో మొదటి బహుమతి మాంటే ఇంగ్లీషు మీడియం స్కూల్ కర్నూలు సాధించుకుంది. కార్యక్రమంలో జిల్లా స్కూల్ గేమ్స్ కార్యదర్శి ఎన్ గిడ్డయ్య, సహాయ కార్యదర్శి కె పరమేష్, డి సుంకరరావు, వ్యాయామ ఉపాధ్యాయులు, రాజేష్, వేణుగోపాల్, రంగస్వామి,చందు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ఆలయ నిర్మాణం సజావుగా జరిగేందుకు అధికారులు చొరవ చూపాలి

–అధికారులనుకోరుతున్న గ్రామ ప్రజలు

**చాగలమర్రి, నవంబర్ 14, ప్రభాతవార్త:** మండలంలోని రాంపల్లె గ్రామంలో గత 200 సంవత్సరాలపైబడి రామాలయం గుడి గ్రామంలో ఒక నాయకుడు సొంతంగా ఆలయ నిర్మాణం చేపట్టాలనే ఉద్దేశంతో ఉన్న పాత దేవాలయాన్ని కూల్చివేశారు. ఆయన నిర్ణయానికి గ్రామస్థులంతా వ్యతిరేకించి ఆలయానికి ఒక కమిటీని ఏర్పాటు చేసి గ్రామంలోఅందరి సహకారంతో చందాలు వసూలు ఆలయ నిర్మాణం చేపట్టాలని అందరు ఒక అంగీకారానికి వచ్చామన్నారు. గత సంవత్సరం గుడి నిర్మాణానికి పునాదులు వేసి కొంత నిర్మాణాన్ని చేపట్టారు. తిరిగి ఆ నాయకుడు గ్రామంలో ఏవరిని చందాలు అడగవద్దు నా సొంత డబ్బుతోనే ఆలయం నిర్మిస్తానని చెప్పడంతో గ్రామస్థులంతా తీవ్రంగా వ్యతిరేకిస్తుండడంతో ఆలయ నిర్మాణం నిలిచిపోయింది. ఇప్పుడు గ్రామ ప్రజలంతా ఏకమై అందరం కలిసి నిర్మాణం చేప్పడంతో ఆతను ఆ నిర్ణయానికి ఒప్పుకోవడం లేదని తెలిపారు. ఆ దేవాలయం పూర్వం నుండి గ్రామ కంఠంలో ఉండడం వల్ల సొంత నిర్ణయానికి గ్రామప్రజలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. గతం నుండి ఆ గ్రామం ఫ్యాక్షన్ గ్రామం కావడం వల్ల ఎక్కడినుంచి ఏ సమస్య వస్తుందోననివారు ఆందోళన చెందుతున్నారు. అధికారులు ఈగ్రామంపై ప్రత్యేక దృష్టి పెట్టి దేవాలయ కమిటీ ఏర్పాటుచేసి గ్రామ ప్రజల సహకారంతో ఆలయ నిర్మాణం సజావుగా జరిగేందుకు కృషిచేయాలని గ్రామప్రజలు కోరుతున్నారు.

## గ్రామాల అభివృద్ధి ప్రణాళికపై ఒకరోజు శిక్షణ కార్యక్రమం

**చాగలమర్రి, నవంబర్ 14, ప్రభాతవార్త:** గ్రామ పంచాయితీల అభివృద్ధి ప్రణాళికపై ఎంపీపీ వీరభద్రుడు అధ్యక్షతన ఎంపీడిఓ రాజేంద్రప్రసాద్ ఆధ్వర్యంలో సర్పంచ్‌లు,ఎంపీటిసిలు, వార్డు సభ్యులు అధికారులతో ఒక రోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. గురువారం స్థానిక మండల పరిషత్ సమావేశ భవనంలో ఈశిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా 2025–26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి అబివృద్ధి ప్రణాళిక, మరియు బ్లాక్ పంచాయితీ అభివృద్ధి ప్రణాళికపై స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు, ఎంపీపీ వీరభద్రుడు జ్యోతిప్రజ్వలన చేసి ప్రారంభించారు. అనంతరం ఎంపీపీ మాట్లాడుతూ ప్రతి ఒక్క ప్రజాప్రతినిధి, అధికారులు అభివృద్ధిపై ప్రణాళికలు రూపొందించుకొని అభివృద్ధి చేపట్టాలని కోరారు. పంచాయితీలు అభివృద్ధి చెందాలంటే ముందునుంచే ఒక ప్రణాళిక ప్రకారం చేయాలన్నారు. ఈకార్యక్రమంలో ఈఓఆర్డి తహిర్ ఉశేన్, ఏఈలు కొండారెడ్డి, జగ్గయ్య, ఏపీఓ నిర్మల, అంగన్‌వాడీ సూపర్‌వైజర్ సుశీల, ఏపీఎం నాగన్న, పలువురు ప్రజాప్రతినిధులు, పంచాయితీ కార్యదర్శులు, గ్రామైక్యసంఘ విఓలు, తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర మైనార్టీ చైర్మన్‌ను కలిసిన స్థానిక టిడిపి నాయకులు

**చాగలమర్రి, నవంబర్ 14, ప్రభాతవార్త:** రాష్ట్ర మైనార్టీ కార్పొరేషన్ చైర్మన్ ముస్తాక్ మౌలాన అహమ్మద్‌ను చాగలమర్రి టిడిపి నాయకులు గురువారం నంద్యాలలో కలిసి శుభాకాంక్షలు తెలిపి చైర్మన్ శాలువతో సన్మానించారు. రాష్ట్రంలో మైనార్టీలు ఎదుర్కొంటున్న సమస్యలపై దృష్టిపెట్టాలని వారు కోరినట్లు తెలిపారు. మైనార్టీ యువతను కార్పొరేషన్ ద్వారా ఆర్థికసాయం చేసి వారు ముందుకు వెళ్లె విధంగా చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో ఎంఎస్ షమిద్దీన్, మైనార్టీ నాయకులు కొలిమి వుశేన్‌వలి, కొలిమి షరీఫ్, వార్డు మెంబర్ మౌలాలి, 4వ ఎంపిటిసి జట్టి నాగరాజు, హానిఫ్, గఫార్, ఎస్ఎంపి చైర్మన్ జల్సా గౌస్, అజీమ్ తదితరులు పాల్గొన్నారు.

## నాయిబ్రహ్మణులకు సముచిత స్థానం కల్పించిన పార్టీ తెలుగుదేశం పార్టీ

–నాయిబ్రహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ పాలకవీటి విజయ కుమార్

**కర్నూలు హాస్పిటల్, నవంబర్ 13, ప్రభాతవార్త:** ముఖ్యమంత్ర నారా చంద్రబాబు నాయుడు కూటమి ప్రభుత్వంలో నామినేటేడ్ పోస్టుల్లో నాయి బ్రహ్మణులకు ప్రాధాన్యత కల్పిస్తు ఏపీ స్టేట్ నాయి బ్రహ్మణ కార్పొరేషన్‌లో నన్ను పాలకవీటి విజయకుమార్‌ను డైరెక్టర్‌గా నియమించినందుకు ముఖ్యమంత్రికి, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌కు,మంత్రి టీజీ భరత్‌కు, ఇంచార్జీ మంత్రి నిమ్మల రామానాయుడుకు, ఎంపీ బస్తిపాటి నాగరాజుకు, ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరికి, టిడిపి జిల్లా అధ్యక్షులు తిక్కారెడ్డికి, పార్టీ ప్రదాన కార్యదర్శి అకేపోగు ప్రభాకర్‌కు, కుడా చైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈసందర్భంగా పాలకవీటి విజయకుమార్ మాట్లాడుతూ నాపై నమ్మకంతో నాకు అప్పగించిన బాధ్యతను శిరసావహిస్తానని నాయిబ్రహ్మణ అభివృద్ధికి తోడ్పడతానని నాయి బ్రహ్మణ సమస్యలను ప్రభుత్వం దృష్టికితీసుకుపోయి వాటిని పరిష్కరించేదిశగా పనిచేస్తానని తెలిపారు.

## నవభారత నిర్మాత జవహర్ లాల్ నెహ్రు

**ఆళ్లగడ్డ, నవంబర్ 13, ప్రభాతవార్త:** భారత తొలి ప్రధాని జవహర్ లాల్ నెహ్రు ప్రజా సంక్షేమం కోసం ఎన్నో సంస్థలు చేపట్టి నవభారత నిర్మాతగా ప్రజల గుండెల్లో చిరస్మరణీయుడుగా నిలిచారని ఆంధ్రప్రదేశ్ ప్రైవేట్ అన్‌ఎయిడెడ్ స్కూల్స్ మేనేజ్‌మెంట్ అసోసియేషన్ ఆళ్లగడ్డ నియోజకవర్గ అధ్యక్షులు టి అమిర్ బాషా తెలిపారు. గురువారం నెహ్రు జయంతిని పురష్కరించుకొని బాలల దినోత్సవం స్థానిక పాంపల్లె రోడ్డులోని ఇండియన్ గ్లోబల్ స్కూల్ అవరణలో కరస్పాండెంట్ దస్తగిరి, వెంకటేశ్వర్‌రెడ్డి ప్రసాద్‌రెడ్డిల అధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళి అర్పించారు. ఈకార్యక్రమానికి అపుస్మా అధ్యక్షుడు టి అమిర్ బాషా ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ పండిట్ జవహర్ లాల్ నెహ్రు స్వాతంత్ర్య పోరాటంలో బ్రిటిష్ వారిని ఎదిరించి జైలు జీవితం గడిపి స్వాతంత్ర్య భారత తొలి ప్రధానిగా భారత దేశాన్ని ప్రజాస్వామ్య శక్తివంతమైన దేశంగా తీర్చిదిద్దారన్నారు.నేటి బాలలే రేపటి పౌరులుగా దేశ సంపద బాలల కోసం విద్యా విషయంలో, పౌష్టిక ఆహార విషయంలో ప్రత్యేకతను చూపించి ఎనలేని సేవ చేశారని ఆయనను కొనియాడారు. నెహ్రు మరణం తరువాత ఆయన జన్మదినంను బాలల దినోత్సవంగా జరుపుకోవడం జరుగుతుందన్నారు. అనంతరం క్రీడల పోటీల్లో విజేతలకు మెడల్స్, జ్ఞాపికలు అందజేశారు. ఈకార్యక్రమంలో వివిధ పాఠశాలల కరస్పాండెంట్, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు విష సర్పాలతో భయం భయం

**: శ్రీపతిరావుపేట గ్రామంలో 6.వతరగతి విద్యార్థికి పాముకాటు**
**: వెంటనే ఆత్మకూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించిన ఉపాధ్యాయులు**

**ఆత్మకూరు,నవంబర్14,ప్రభాతవార్త:** ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు విష స్వరాలతో భయం.. భయంగా విద్యను చదువాల్సిన పరిస్థితి నెలకొందని చెప్పవచ్చు. గురువారం ఆత్మకూరు మండల పరిధిలోని శ్రీపతిరావుపేట గ్రామంలో 6వతరగతి చదువుతున్న విద్యార్థికి పాముకాటు వేసిన సంఘటన చోటు చేసుకుంది. వెంటనే ఆత్మకూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి విద్యార్థికి మెరుగైన వైద్యసేవలు అందించారు. గ్రామస్తులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.. ఉదయానే పాఠశాలకు తయారై రోజు మాదిరిగానే పాఠశాలకు వెళ్ళి స్కూలు దగ్గర ఉన్న విద్యార్థి వెంటనే తమ తరగతి గదిలోకి వెళ్లే క్రమంలో పాము అక్కడే ఉన్న విషయం గమనించలేని విద్యార్థి విష స్వరంపై కాలు పెట్టడంతో ఆ పాము కాలుకు చుట్టుకోని కాటు వేసిందని విద్యార్థిని తల్లిదండ్రులు గ్రామస్తులు భయందోళనకు గురై వెంటనే ఆత్మకూరు ప్రభుత్వ వైద్యశాలలో చికిత్స అందించారు. ప్రభుత్వ పాఠశాలలో రాత్రివేళ సమయంలో విద్యుత్ దీపాలు లేకపోవడంతో విష స్వరాలకు నిలయంగా మారిందని చెప్పవచ్చు. విద్యార్థుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తీసుకోక తప్పదని విద్యాశాఖ అధికారులు తెలియజేస్తున్నారు.
ఈ విషయంపై ఆత్మకూరు మండల విద్యాశాఖ అధికారిని ప్రభాతవార్త వివరణ కోరగా... శ్రీపతిరావుపేట గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో 6వతరగతి చదువుతున్న విద్యార్థి పై విషస్వరం కాటు వేసిన విషయం తెలిసిన వెంటనే ఆ విద్యార్థికి మెరుగైన వైద్య చికిత్సలు అందించడం జరిగిందని మండల విద్యాశాఖ అధికారి సురేష్‌కుమార్ ప్రభాతవార్తతో గురువారం చరవాణి ద్వారా సమాచారం అందించారు. పాఠశాలలో తరగతి గదులను పరిశుభ్రంగా ఉంచి విదుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే ఉపాధ్యాయులపై తగిన చర్యలు తీసుకోక తప్పదని వివరించారు. విద్యార్థికి ఎలాంటి ప్రమాదం లేకపోవడంతో తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ఊపిరి పీల్చుకోవడం జరిగిందని వివరించారు.

## ప్రతి అధికారి గ్రామ అభివృద్ధి కోసం కృషి చేయాలి

**:- ఎంపిడిఓ సువర్ణలత**

**పత్తికొండ,నవంబరు 14,ప్రభాతవార్త :** ప్రతి అధికారి గ్రామ అభివృద్ధి కోసం కృషి చేయాలని ఎంపిడిఓ సువర్ణలత అన్నారు. గురువారం స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల సెక్రటరీలు,సర్పంచ్‌లు,వార్డుమెంబర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామాల్లో పారిశుద్ధ్య పనులు,నీటి సమస్య,వీధిలైట్లు తదితర సమస్యలపై దృష్టి పెట్టాలన్నారు. గ్రామాల్లోని సమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కరించుకునే విధంగా ప్రతి అధికారి కృషి చేయాలన్నారు. ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా గ్రామాల అభివృద్ధి చేపడుతుందన్నారు. ఈఓఆర్‌డి నరసింహుడు,ఎంపిపి నారాయణదాస్,పంచాయతీ సెక్రటరీలు మునిస్వామి,రామకృష్ణ,పవన్,నలగదొడ్డి పంచాయతీ సెక్రటరీ దివ్య,రోజా,విజయ్, సర్పంచ్‌లు కోలంట్ల,విజయలక్ష్మి,వార్డుమెంబర్లు పాల్గొన్నారు.

## కళాశాల,పాఠశాల క్రీడామైదానం అభివృద్ధికి నిధులు కేటాయించాలి

**పత్తికొండ,నవంబరు 14,ప్రభాతవార్త :** పట్టణంలోని కళాశాల,పాఠశాల క్రీడా మైదానం అభివృద్ధికి నిధులు కేటాయించాలని తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి బత్తిన లోకనాథ్,తెదేపా రైతు సంఘం రాష్ట్ర నాయకులు నరసింహులు చౌదరి,ఎస్‌టి సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పి వెంకటపతి,ఆఫీస్ ఇంచార్జ్ హరినాథ్‌గౌడ్‌లు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎస్ఏపి(శాప్)ఛైర్మన్ రవినాయుడును కోరారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎస్ఏపి(శాప్) ఛైర్మన్‌గా రవినాయుడు పదవీ బాధ్యతలు స్వీకరిస్తున్న సందర్భంగా విజయవాడలో ఆయన చాంబర్‌లో తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి బత్తిన లోకనాథ్,తెదేపా రైతు సంఘం రాష్ట్ర నాయకులు నరసింహులు చౌదరి,ఎస్‌టి సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పి వెంకటపతి,ఆఫీస్ ఇంచార్జ్ హరినాథ్‌గౌడ్‌లు కలిసి అభినందనలు తెలియజేసి శాలువా,పూలమాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా బత్తిన లోకనాథ్ మాట్లాడుతూ పత్తికొండలో క్రీడలను అభివృద్ధి చేయడానికి మీ యొక్క సహాయ,సహకారాలు అందించాలన్నారు. పత్తికొండ క్రీడామైదానం మరియు కెవికె స్టేడియం అభివృద్ధి కోసం నిధులు కేటాయించాలన్నారు. పత్తికొండలో సమస్యలు పరిష్కరించడం వలన క్రీడాభివృద్ధి చెంది పత్తికొండ క్రీడాకారులు రాష్ట్ర,జాతీయ స్థాయిలో రాణించి నియోజకవర్గానికి మంచిపేరు తీసుకొస్తారన్నారు.

## ప్రణాళికలతోనే పంచాయతీల అభివృద్ధి

**:- ఈఓఆర్‌డి శ్రీహరి**

**తుగ్గలి,నవంబరు 14,ప్రభాతవార్త :** పక్కా ప్రణాళికలు తయారు చేయడం ద్వారానే పంచాయతీలు అభివృద్ధికి నోచుకుంటాయని ఈఓఆర్‌డి శ్రీహరి పేర్కొన్నారు. గురువారం మండల కేంద్రమైన తుగ్గలిలోని స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులకు గ్రామాల అభివృద్ధి కార్యక్రమాలపై శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఈఓఆర్‌డి శ్రీహరి మాట్లాడుతూ గ్రామ పంచాయతీలలో ప్రణాళికబద్ధమైన కార్యాచరణతోనే అభివృద్ధి సాధ్యపడుతుందని సూచించారు. ప్రజా ప్రతినిధులను భాగస్వాములను చేసి గ్రామ పంచాయతీలకు వస్తున్న నిధులు గ్రామ పంచాయతీల ఆదాయ వనరులను కలుపుకుని చేపట్టాల్సిన పనులను రూపొందించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీలు నారాయణస్వామి,రాజు నాయక్,గోపాల్,కార్తీక్,రామకృష్ణ,శివ, దేవేంద్ర, ముంతాజ్ బేగం,గీత,పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

## మందకృష్ణ మాదిగ సభను విజయవంతం చేయండి

**పెద్దకడుబూరు,నవంబరు 14,ప్రభాతవార్త**

ఎస్‌సి వర్గీకరణ సాధనే లక్ష్యంగా ఈ నెల 18న కర్నూలు నగరం నందు కోల్స్ కాలేజ్ గ్రౌండ్ ఆవరణలో ఏర్పాటు చేస్తున్న మందకృష్ణ మాదిగ సభలో వేలాదిమంది పాల్గొని విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్ష,కార్యదర్శులు యువరాజ్ మాదిగ,సతీష్ మాదిగలు కోరారు. గురువారం మందాకృష్ణ సభకు సంబంధించి పోస్టర్లను ఎమ్మార్పీఎస్ నాయకులు విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీం కోర్టు ఆగస్టు 1న ఎస్‌సి రిజర్వేషన్ వర్గీకరణపై ఇచ్చిన సానుకూల తీర్పును ఆంధ్రప్రదేశ్‌లో గ్రూప్-1,పోలీస్ కానిస్టేబుళ్ల నియామక ప్రక్రియను ఎస్‌సి వర్గీకరణ అమలయ్యేంతవరకు నిలుపుదల చేయాలని వారు డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు మందాకృష్ణ మాదిగతో ఈ విషయమై సానుకూలంగా మాట్లాడారన్నారు. ఉమ్మడి కర్నూలు జిల్లా నుండి సభకు భారీ సంఖ్యలో మాదిగ సోదరులు హాజరు కావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు దుర్గప్ప,జంబన్న,శాంతిరాజు,ముక్కరన్న,అర్లప్ప,నరసన్న తదితరులు పాల్గొన్నారు.

## పేదల ఇళ్ల స్థలాల ఇంటి నిర్మాణ సాధనకై పోరాడాలి

**- సిపిఐ జిల్లా కార్యదర్శి గిడ్డయ్య**

**పత్తికొండ,నవంబరు 14,ప్రభాతవార్త :** పేదల ఇళ్ల స్థలాల ఇంటి నిర్మాణ సాధనకై పోరాడాలని సిపిఐ జిల్లా కార్యదర్శి గిడ్డయ్య పిలుపునిచ్చారు. గురువారం పట్టణంలో పత్తికొండ,తుగ్గలి,మద్దికెర మండల సమితి సమావేశం సిపిఐ మండల కార్యదర్శి రాజాసాహెబ్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా గిడ్డయ్య మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏపి వ్యకాస జిల్లా కార్యదర్శి నబీరసూల్,తుగ్గలి,మద్దికెర మండలాల కార్యదర్శి సొంతం నాగరాజు,సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కారుమంచి,ఏపి రైతు సంఘం నియోజకవర్గ అధ్యక్ష,కార్యదర్శులు సురేంద్రకుమార్,ఉమాపతి,సిపిఐ జిల్లా సమితి సభ్యులు కారన్న,తిమ్మయ్య,సిపిఐ పట్టణ కార్యదర్శి రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గ్రంథాలయ వారోత్సవాలు

**పెద్దకడుబూరు,నవంబరు 14,ప్రభాతవార్త :** మండల కేంద్రమైన పెద్దకడుబూరులో లైబ్రేరియన్ ఆశాజ్యోతి ఆధ్వర్యంలో స్థానిక గ్రంథాలయం నందు గురువారం 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను గ్రామ సర్పంచ్ రామాంజనేయులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నెహ్రూ జయంతి,బాలల దినోత్సవం జరుపుకోవడం సంతోషంగా ఉందన్నారు. ముందుగా నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి వారోత్సవాలను ప్రారంభించారు. గ్రంథాలయం యొక్క విశిష్టతను విద్యార్థులకు వివరించారు. విద్యార్థులు ప్రతిరోజు గ్రంథాలయానికి వచ్చి దినపత్రికలతో పాటు దేశ నాయకుల చరిత్రలను చదువుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ శివన్న,హెచ్ఎం వెంకటేశ్వర్లు,గ్రామస్తులు పాల్గొన్నారు.

## భారతదేశం దశదిశనిర్దేశం చేసిననేత మాజీ ప్రధానమంత్రి జవహర్‌లాల్ నెహ్రూ

**- హెచ్ఎం మధుసూధనరావు**

**పగిడ్యాల, నవంబరు 14,ప్రభాతవార్త :** భారతదేశం దశదిశనిర్దేశం చేసిన నేత దేశప్రథమ మాజీ ప్రధానమంత్రి పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ అని జెడ్పీ పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె.మదుసూధనరావు అన్నారు. స్థానిక జెడ్పీపాఠశాలలో గురువారం బాల దినోత్సవం సందర్భగా జవహర్‌లాల్ నెహ్రూ జయంతిని పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి పూలమాలువేసి నివాళ్ళుఅర్పించారు. ఈ సందర్భంగా హెచ్ఎం మధుసూధనరావు మాట్లాడుతూ పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ అయనసేవలను మరువలేమనీ చిరస్మరణీయుడనీ ఆయన సేవలను కొనియాడారు. బాల దినోత్సవం సందర్భంగా విద్యార్థినీ విద్యార్థులకు నిర్వహించిన ఆటలపోటీలలో గెలుపొందిన విద్యార్థినీ విద్యార్థులకు బహుమతులు హెచ్ఎం మధుసూధనరావు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## సూపర్‌సిక్స్ పథకాలు వెంటనే అమలు చేయాలి

**:- సిపిఎం జిల్లా కార్యదర్శి పిఎస్ రాధాకృష్ణ**

**ఆలూరు,నవంబరు 14,ప్రభాతవార్త :** ఎన్నికల ముందు రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీలైన సూపర్‌సిక్స్ పథకాలను వెంటనే అమలు చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి పిఎస్ రాధాకృష్ణ,సీనియర్ నాయకులు కెపి నారాయణస్వామిలు అన్నారు. గురువారం ఆలూరు తహశీల్దార్ కార్యాలయం ముందు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్త పిలుపుమేరకు సూపర్‌సిక్స్ పథకాలు వెంటనే అమలు చేయాలని వారు ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సిఎం చంద్రబాబునాయుడు ఎన్నికల ముందు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే సూపర్‌సిక్స్ పథకాలు అమలు చేస్తామని హామీ ఇచ్చారన్నారు. ఆ హామీలను వెంటనే అమలు చేయాలని వారన్నారు. అలాగే అధిక ధరలను తగ్గించి పెంచిన విద్యుత్ చార్జీలను ఉపసంహరించుకోవాలని,తల్లికి వందనం డబ్బులు వెంటనే విడుదల చేయాలని,రైతుభరోసా డబ్బులు రైతన్నలకు వెంటనే అకౌంట్‌లో జమచేయాలని,రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలి,రేషన్ షాపుల ద్వారా అన్ని నిత్యావసర సరుకులు పంపిణీ చేయాలన్నారు. 18సం॥లు నిండిన ప్రతి మహిళకు రూ.1500లు ఇవ్వాలని,నిరుద్యోగులకు నిరుద్యోగ బృతి,మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించాలన్నారు. అలాగే ఆలూరు నియోజకవర్గ ప్రజల చిరకాల కోరిక అయినటువంటి వేదావతి రిజర్వాయర్ పనులు ప్రారంభించి పూర్తి చేయాలన్నారు. సిద్దేశ్వరనగర్‌లో సిపిఎం కాలనీలో కొట్టాలు వేసుకున్న పేదలకు పట్టాలు ఇవ్వాలన్నారు. వలసలు నివారించి ప్రభుత్వం పనులు కల్పించాలని తదితర డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని తహశీల్దార్ గోవింద్‌సింగ్‌కు అందచేశారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి షాకీర్,నాయకులు ఈరన్న,మైన,శేఖన్‌బీ, విఠల్,పరమేష్‌రెడ్డి,రైతులు తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి ప్రణాళికపై శిక్షణ

**కోసిగి, నవంబరు 14, ప్రభాతవార్త :** కోసిగి ఎంపీడీవో కార్యాలయంలో గ్రామ పంచాయతీ అభివృద్ధి ప్రణాళిక, మండల, జిల్లా పరిషత్ అభివృద్ధి ప్రణాళికలపై సర్పంచ్‌లకు,కార్యదర్శులకు, డిజిటల్ అసిస్టెంట్లు, వీవో ప్రెసిడెంట్లు, మండల స్థాయి అధికారులకు శుక్రవారం శిక్షణా కార్యక్రమాన్ని ఎంపీపీ లవకుశ ఈరన్న అధ్యక్షతన ఎంపీడీవో వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో నిర్వహించారు.. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎంపీపీ ఈరన్న మాట్లాడుతూ పంచాయతీల అభివృద్ధిలో ప్రణాళికలు అత్యంత ప్రాధాన్యమైనవని, స్థానిక అవసరాల మేరకు నిధుల లభ్యతతో ప్రణాళిలను సిద్ధం చేయాలన్నారు..ఎంపీడీవో వెంకటేశ్వర్లు మాట్లాడుతూ పంచాయతీ ఆర్థిక వనరులైన 15వఆర్థిక సంఘం నిధుల నిబంధనల మేరకు టైడ్ గ్రాంట్ 60శాతం పారిశుద్ధ్యం, తాగునీటికి, మిగిలిన 40 శాతం అన్‌టైడ్ ఇతరఅవసరాలకు వినియోగించాలని, ఇందుకు ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో గ్రామ పంచాయతీలను అభివృద్ధి చేసుకోవాలని సూచించారు..

## మధుమేహంపై అవగాహన అవసరం : డాక్టర్ యశస్విని

**జూపాడుబంగ్లా,నవంబర్ 14,ప్రభాతవార్త**

మనిషి జీవనశైలిలో మార్పుల కారణంగా అనేక రుగ్మతలతో భాధపడుతున్నారని, అందులో మధుమేహం ఒకటని, దీనిపై అవగాహన పెంచుకుని, ముందు జాగ్రత్తలు తీసుకోవాలని, వైద్యుల పర్యవేక్షణలో మందులు వాడాలని పారుమంచాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి యశస్విని సూచించారు. జూపాడుబంగ్లా మండలంలోని మండ్లెం గ్రామంలో ప్రపంచ మధుమేహ దినోత్సవం సందర్భంగా గురువారం వైద్య సిబ్బంది ఆధ్వర్యలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ నెల 14 వతేది నుంచి క్యాన్సర్ వ్యాధి, బిపి, మధుమేహం, ఇతర దీర్ఘ కాలిక వ్యాధులపై ఇంటింటి సర్వే ప్రారంభమైందన్నారు. గతంలో నిర్వహించిన ఎన్‌సిడి సర్వే కంటే మెరుగ్గా ఎన్‌సిడి 3.0 సర్వేలో ప్రజల వ్యక్తిగత ఆహారపు అలవాట్లు,జీవనశైలి మరియు రొమ్ము, నోటి గర్భాశం ముఖద్వారం క్యాన్సర్ స్క్రీనింగ్ జోడించడం జరిగిందన్నారు. సర్వేలో భాగంగా ఎంఎల్‌హెచ్‌పి, ఏఎన్ఎం, ఆశా కార్యకర్తలు టీంగా ఏర్పడి ఇంటింటికి వెళ్లి, 18 సంవత్సరాలు నిండిన యువతి, యువకులందరికి వైద్య పరీక్షలు నిర్వహించి, ఆ సమాచారాన్ని వెంటనే ఆన్‌లైన్లో అప్‌డేట్ చేస్తారన్నారు. క్యాన్సర్ లక్షణాలు గుర్తించిన వారిని వైద్యాదికారికి రెఫర్ చేస్తారన్నారు. ప్రజలందరూ ఈ సర్వేకు సహకరించాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో పిహెచ్ఎన్ భ్రమరాంబ, ఎంపిహెచ్ఈఓ గుట్టలయ్య, సూపర్‌వైజర్ జయకుమారి, ఆరోగ్యకార్యకర్తలు ఇందిర,చిన్నక్క తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు

**ఆత్మకూరు,సెప్టెంబర్14,ప్రభాతవార్త:** బాలల దినోత్సవ వేడుకల సందర్భంగా గురువారం మండల పరిధిలోని డిపాల్‌హైస్కూలులో ఘనంగా బాలల దినోత్సవ వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఫాదర్ అశోక్ ఆనంద్‌కుమార్ హాజరైయ్యారు. ముందుగా పాఠశాల ప్రిన్సిపల్ పాధర్ సీన్స్ జాకబ్, వైస్ ప్రిన్సిపల్ ఫాదర్ వినిత్, హస్టల్ ప్రిన్సిపల్ శాంటోలు జ్యోతిప్రజ్వలన వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ముందుగా పాఠశాలో చదివే విద్యార్తిని, విద్యార్థులు సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి ఆనందోత్సవాల మధ్యలో నిర్వహించారు. అనంతరం సమావేశంలో మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులు అని అన్నారు. విద్యార్థుల మంచిచదువు విద్యాబోధనతో ఉండాలని తెలిపారు. చాచా నెహ్రూ గురించి విద్యార్థులకు వివరించారు. 2023-24 సంవత్సరంలో పదవతరగతిలో టాపర్‌లుగా నిలచిన ఆరుగురు విద్యార్థులకు బహుమతులు అందజేశారు. లోకేష్ అనే విద్యార్థికి ల్యాప్‌ట్యాప్ మిగతా ఐదు మందికి వివిద బహుమతులు అందిచిన్నట్లు వివరించారు. గురువులను, తల్లిదండ్రులను గౌరవించిన్నప్పుడే విద్యార్థులు ఉన్నత స్థాయి శిఖరాలకు చేరుకుంటారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.




## గ్రంథాలయ వారోత్సవాలు ప్రారంభం..

**కోసిగి, నవంబరు 14, ప్రభాతవార్త :** 57వ గ్రంథాలయ వారోత్సవాలను కోసిగి గ్రంథాలయ అధికారి దూలయ్య ఆధ్వర్యంలో ప్రారంభించారు..శుక్రవారం స్థానిక గ్రంథాలయంలోప్రాథమిక పాఠశాల హెచ్ఎం హేమంత్‌బాబు చాచా నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి చిన్న పిల్లల మధ్య ఈ వేడుకలను నిర్వహించారు..అనంతరం చాచా నెహ్రూ దేశానికి చేసిన సేవలు, చిన్న పిల్లల పట్ల ఆయనకున్న ప్రేమానురాగాల గురించి పిల్లలకు వివరించారు.. అలాగేఇదే రోజు గ్రంథాలయంను ప్రారంభించడం జరిగిందని దీంతో ప్రతి సంవత్సరం గ్రంథాలయ వారోత్సవాలను జరుపుకుంటున్నట్లు తెలిపారు.. వారం రోజుల పాటు వివిధ దశల్లో నిర్వహిస్తున్నట్లు గ్రంథాలయ అధికారి దూలయ్య తెలిపారు..

## మిల్టన్ స్కూల్‌లో బాలల దినోత్సవం

**ఆదోని,నవంబరు 14,ప్రభాతవార్త**

పట్టణంలోని మిల్టన్ గ్రామర్ హైస్కూల్ నందు బాలల దినోత్సవం గురువారం ఘనంగా నిర్వహించారు. ముందుగా పాఠశాల కరస్పాండెంట్ హెచ్ రమేష్‌బాబు ముందుగా పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ జీవిత చరిత్రను విద్యార్థులకు చక్కగా వివరించారు. ప్రపంచంలోని అన్ని దేశాలతో మంచి సంబంధాలు,శాంతి అవసరమని నెహ్రూ అప్పుడే తెలియజేశారని చెప్పారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వెంకటేష్ బాబు హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ పిల్లలంటే నెహ్రూకు చాలా ఇష్టమని చాచా అంటే మేనమామ అని అర్థమన్నారు. అలాగే ప్రిన్సిపల్ నాగరాజు మాట్లాడుతూ నెహ్రూ చేసిన సేవలను కొనియాడారు.

## వాహనదారులు రోడ్డు నిబంధనలు పాటించాలి

**:- తుగ్గలి ఎస్ఐ కృష్ణమూర్తి**

**తుగ్గలి,నవంబరు 14,ప్రభాతవార్త :** వాహనదారులు రోడ్డు నిబంధనలను పాటించాలని,ప్రయాణ సమయంలో వాహనదారులు సరియైన దృవపత్రాలు కలిగి ఉండాలని తుగ్గలి ఎస్ఐ కృష్ణమూర్తి తెలిపారు. గురువారం మండల కేంద్రమైన తుగ్గలిలో స్థానిక పోలీస్‌స్టేషన్ వద్ద తమ సిబ్బందితో కలిసి వాహనాల తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ వాహనాల్లో ప్రయాణించే వారు కచ్చితంగా సరైన పత్రాలు కలిగి ఉండాలని సూచించారు. బైకుపై వెళ్లేవారు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలన్నారు. ఆటోలో పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకోరాదన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపరాదన్నారు. సరైన దృవపత్రాలు లేని వాహనాలకు జరిమానా విధించడం జరిగిందని తెలిపారు. రోడ్లపై నిర్లక్ష్యం,భాద్యతారహితంగా వాహనాలు నడుపుతూ ఎంతో మంది రోడ్డు ప్రమాదాల బారిన పడి నిండు ప్రాణాలను కోల్పోతున్నారని అన్నారు. వాహనదారులు వేగాన్ని నియంత్రించుకుంటూ సురక్షితంగా తమ గమ్యస్థానాలకు చేరుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ ఖాదర్ భాష,కానిస్టేబుళ్లు నారాయణస్వామితో పాటు పలువురు పాల్గొన్నారు.

## భవ్య వైన్‌షాపులో దొంగతనం

**దేవనకొండ,నవంబరు 14,ప్రభాతవార్త :** మండల కేంద్రమైన దేవనకొండలోని భవ్య వైన్‌షాపు నందు గురువారం వేకువజామున 4:18గంటల సమయంలో దొంగతనం జరిగినట్లు వైన్ షాపు నిర్వాహకులు తెలిపారు. గుర్తుతెలియని ఇద్దరు వ్యక్తులు స్కూటీ మీద వచ్చి రూ.9500ల నగదును దొంగలించినట్లు సిసి కెమెరా ఫుటేజ్‌లో రికార్డు అయ్యిందని తెలిపారు.

## శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే చర్యలు తప్పవు

**:- ఆలూరు సిఐ వెంకట చలపతి**

**ఆలూరు,నవంబరు 14,ప్రభాతవార్త :** ప్రశాంతమైన గ్రామాల్లో ఎవరైనా శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే అట్టివారిపై చర్యలు తప్పవని ఆలూరు సిఐ వెంకట చలపతి హెచ్చరించారు. గురువారం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఆలూరు సిఐగా వెంకట చలపతి బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలూరు నియోజకవర్గంలో ఎవ్వరు కూడా అల్లర్లకు పాల్పడకుండ ప్రశాంత జీవనం గడపాలన్నారు. మట్కా,పేకాట,అక్రమ మద్యం రవాణా తదితర అసాంఘిక కార్యకలాపాలపై ఉక్కుపాదం మోపుతామన్నారు.




## 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ప్రారంభం

**- గ్రంథాలయ అధికారిణి మద్దమ్మ**

**పగిడ్యాల, నవంబరు 14,ప్రభాతవార్త :** స్థానిక పగిడ్యాల గ్రంథాలయంలో గురువారం 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను గ్రంథాలయ అధికారిణి మద్దమ్మ ప్రారంభించారు. 14వతేదీ నుండి 20వతేదీ వరకు గ్రంథాలయవారోత్సవాలు నిర్వహించడం జరుగుతుందనీఅందరు పాల్గొని విజయవంతం చేయాలనీ గ్రంథాలయ అధికారిని కోరారు. బాలల దినోత్సవం సందర్భగా ప్రథమ దేశప్రధానమంత్రి జవహర్‌లాల్ నెహ్రూ చిత్రపటానికి పూమలాలవేసి వివాళ్లు అర్పించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీపాఠశాల విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు. విద్యార్థినీ విద్యార్థుల చేత ప్రతిజ్ఞ చేయించారు. విద్యార్థినీ విద్యార్థులకు చాక్‌లెట్లు గ్రంథాలయ అధికారిణి మద్దమ్మ అంద జేశారు.

## గ్రామాల అభివృద్ధికి ప్రతిపాదనలు తయారు చేయండి

**:- చిప్పగిరి ఎంపిడిఓ అల్లాబకాష్**

**చిప్పగిరి,నవంబరు 14,ప్రభాతవార్త :** 2025-26ప్రణాళిక ప్రకారం ప్రతి గ్రామంలో ఆయా శాఖల అధికారులు అభివృద్ధికి ప్రతిపాదనలు తయారు చేయాలని చిప్పగిరి ఎంపిడిఓ అల్లాబకాష్ సూచించారు. గురువారం మండల కేంద్రమైన చిప్పగిరి ఎంపిడిఓ కార్యాలయ సమావేశ భవనంలో మండలంలోని ప్రజాప్రతినిధులు అన్ని శాఖల మండల స్థాయి అధికారులతో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ అల్లాబకాష్ మాట్లాడుతూ గ్రామాలలో అభివృద్ధి ప్రణాళిక ప్రకారం ఆయా శాఖల అధికారులు ఆలోచించి సరైన నిర్ణయంతో ప్రతిపాదనలు తయారు చేసే పంపాలన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రత్యేక అధికారి కచ్చితంగా ప్రణాళిక ప్లాన్‌ను తయారు చేయాలన్నారు. అభివృద్ధి ధ్యేయంగా ముందుకు నడిపించడం కోసం కూటమి ప్రభుత్వం నేడు ఈ సమావేశం యొక్క ముఖ్య ఉద్దేశ్యమన్నారు. హెల్త్,విద్య,స్త్రీ,శిశు సంక్షేమం,ఉపాధి హామీ,పిఆర్,ఆర్‌డబ్ల్యుఎస్,వెలుగు తదితర శాఖల అధికారులు పక్కా ప్రణాళికతో నివేదికలను తయారు చేసి అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి నంచర్ల నరసింహులు,చిప్పగిరి సర్పంచ్ గోవిందరాజులు,డేగులహాల్ సర్పంచ్ నీలకంఠ,నేమకల్లు సర్పంచ్ ప్రేమ్‌కుమార్,డాక్టర్ అఫ్రోజ్ జహాన్,విద్యాధికారి సావిత్రమ్మ,ఐసిడిఎస్ సూపర్‌వైజర్ ప్రసన్న,ఏపిఓ జుబేర్ అహ్మద్,హౌసింగ్ ఏఈ భవ్య,పంచాయతీ కార్యదర్శులు సురేంద్రనాథ్,నరసింహులు,సుధీర్,నాయక్‌తో పాటు ఆయా గ్రామాల ఇంజనీరింగ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

## నాటు సారా రవాణా చేస్తున్న వ్యక్తి అరెస్టు

**నందికొట్కూరు,నవంబర్ 14,ప్రభాతవార్త:** మోటారు సైకిల్ పై నందికొట్కూరు నుండి అల్లూరు కు వెళ్ళే రహదారిలో నాటు సారా రవాణా చేస్తున్న శికారి అశోక్ అనే వ్యక్తిని అరెస్టు చేసి కేసు నమోదు చేసినట్లుగా నందికొట్కూరు ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్‌శాఖ సి.ఐ.రామాంజనేయులు తెలిపారు. గురువారం కర్నూలు జిల్లా డిప్యూటి కమీషనర్ శ్రీదేవి, నంద్యాల జిల్లా ఎక్సైజ్ అధికారి ఎస్.రవికుమార్ ఆదేశాల మేరకు తనిఖీలు చేస్తుండగా అశోక్ 20 లీటర్ల నాటుసారా తన మోటారు సైకిల్‌పై తీసుకెళుతుండగా పట్టుకున్నట్లుగా ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సై జఫ్రుల్లా, హెడ్‌కానిస్టేబుల్ పద్మనాభం, కానిస్టేబుళ్ళు సుధీర్, శివన్న, మధుప్రసాద్,సంధ్యారాణి పాల్గొన్నారు.

## ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు

**మంత్రాలయం,నవంబర్ 14,ప్రభాతవార్త:** నియోజకవర్గకేంద్రమైన మంత్రాలయంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జాతీయ బాలల దినోత్సవ వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి.ఇంఛార్జ్ హెచ్ఎం విఠోబారావు ఆధ్వర్యంలో ఈ వేడుకలు నిర్వహించారు.ముందుగా చాచానెహ్రూ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.అనంతరం బాలల దినోత్సవ విశిష్టతను విద్యార్థులకు తెలియజేశారు.ఈ సందర్భంగా విద్యార్థినీ,విద్యార్థులకు సాంఃస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు చంద్రశేఖర్,రామన్న,భూషణ్, వీరేష్‌రావు,అన్వర్, ఈరన్న, ఉమామహేశ్వరి,వీణాకుమారి,పుష్పలత తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి పనులు కల్పించి, వలసలు నివారించాలి

**ఆదోని,నవంబరు 14,ప్రభాతవార్త**

మండలంలోని ఉపాధి కూలీలకు పనులు కల్పించి వలసలు నివారించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కె వెంకటేశులు అన్నారు. గురువారం సిపిఎం ఆధ్వర్యంలో ఎంపిడిఓ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని పెద్దతుంబళం, కుప్పగల్,బల్లేకల్లు,పాండవగల్లు, జాలిమంచి,గణేకల్లు, దొడ్డనకేరి,మాంత్రికి, పెసలబండ, కపటి,అరెకల్లు,నాగలాపురం తదితర గ్రామాలలో వ్యవసాయ కూలీలు వేల సంఖ్యలో వలసలు వెళ్లారని,వలసల నివారణ కోసం తక్షణమే అన్నిగ్రామల్లో ఉపాధి హామీ పనులు కల్పించాలన్నారు. వేలాదిమంది వలసలు వెళుతుంటే కూటమి ప్రభుత్వం,అధికారులు నిద్రమత్తులో ఉండి వలసల నివారణ కోసం ఉపాధి హామీ పనులు కల్పించకుండ ఉపాధి హామీలో రాజకీయం చేస్తున్నారని విమర్శించారు. ఇప్పటికైనా మండల అధికారులు జోక్యం చేసుకుని ఉపాధి పనులు కల్పించాలని డిమాండ్ చేశారు. అలాగే పాండవగల్లు గ్రామ ఫీల్డ్ అసిస్టెంట్‌గా వీరమ్మనే కొనసాగించే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. అనంతరం ఎంపిడిఓ రాజేంద్రప్రసాద్,ఇంచార్జ్ ఏపిఓ కాలిక్ భాషాలకు వినతిపత్రాలు అందచేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి కె లింగన్న,మండల కార్యవర్గ సభ్యులు ఉచ్చీరప్ప,రామాంజనేయులు,మండల నాయకులు శేఖర్,రామాంజనేయులు,భాష,తిక్కప్ప,లక్ష్మన్న,హనుమంతరెడ్డి,ఆయాగ్రామాల శాఖ కార్యదర్శులు గోవిందు,కె వెంకటేష్,దస్తగిరి భాషా,బసరకోడు రామాంజనేయులు, మునిస్వామి, పరమేష్,కర్ణ,అయ్యన్న,పార్టీ సభ్యులు,సానుభూతిపరులు,పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

## చెంచులకు క్రొత్త ఇళ్ల నిర్మాణం చేపట్టాలి

**శ్రీశైలంప్రాజెక్టు,నవంబర్14,ప్రభాతవార్త**

ఆదిమజాతి చెంచు గిరిజనులకు క్రొత్త ఇళ్ళు నిర్మాణం జరపాలని,అదే విధంగా ఇళ్ల స్థలాలు లేనివారికి ఇళ్ల స్థలాలను ప్రభుత్వం కేటాయించాలని సిపిఐఎంఎల్ మాస్‌లైన్ ప్రజాపంథా జిల్లా నాయకుడు వై.ఆశీర్వాదం కోరారు.శ్రీశైలం,సుండిపెంట గ్రామాల్లో చెంచుల ఇళ్లు కూలిపోయాయని,వాటిలోనే దుర్భరజీవితం చెంచులు అనుభవిస్తున్నారని పేర్కన్నారు.పాత ఇళ్లను మరమత్తులు చేసేది కాంకుడా క్రొత్త ఇళ్లను నిరాఖ్మిస్తే బాగుటుందని అన్నారు.ఈక్రమంలోనే పూరి గుడేసెలో ఉంటున్న చెంచులకు క్రొత్త ఇళ్ల నిర్మాణం చేయాలని తెలిపారు.చెంచుల పడుతున్న ఇబ్బందులపట్ల రాష్ట్ర ప్రభుత్వం,సంబందితశాఖ అధికారులు స్పందించి సమగ్ర పరిశీలన చేసి చెంచులను ఆదుకోవాలని కోరారు.

## పిల్లల ఉజ్వల భవిష్యత్తును తీర్చిదిద్దుదాం..!

**పత్తికొండ,నవంబరు 14,ప్రభాతవార్త :** పట్టణంలోని స్థానిక జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో గురువారం బాలల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు భ్రమరాంబ ఆధ్వర్యంలో ఈ వేడుకలు నిర్వహించారు. ముందుగా మొట్ట మొదటి భారత ప్రధానమంత్రి పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి పాఠశాల పిల్లల ఉజ్వల భవిష్యత్తును తీర్చిదిద్దాలన్నారు. నేటి బాలలే రేపటి భావితరాల నిర్మాతలు అన్నారు. నాణ్యమైన విద్య,పోషకాహారం,ఆరోగ్యం అందించినప్పుడే వారి ఉజ్వల భవిష్యత్తుకు బంగారు బాటలు వేసిన వారవుతామన్నారు. బాల బాలికల సంపూర్ణ వికాసానికి మనమంతుగా కృషి చేద్దామన్నారు. ఈ కార్యక్రమంలో పిల్లలు అనేక సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించారు. వివిధ రకాలైన వ్యాసరచన పోటీలు,క్రీడలలో విజేతలైన వారికి బహుమతులను అందచేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యయుని,ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## సొంత నిధులతో తాగునీటి బోరు వేయించిన సర్పంచ్

**పెద్దకడుబూరు,నవంబరు 14,ప్రభాతవార్త :** మండల పరిధిలో దొడ్డిమేకల గ్రామ శివారులో ఎమ్మిగనూరుకు వెళ్లే రోడ్డు పక్కన శివస్వాముల అన్నదాన వసతి కోసం గ్రామ సర్పంచ్ చంద్రశేఖర్ ఆచారి రూ.40వేల సొంత నిధులతో గురువారం తాగునీటి బోరు వేయించారు. ఈ సందర్భంగా సర్పంచ్ చంద్రశేఖర్ మాట్లాడుతూ ప్రతి ఏటా మహాశివరాత్రి సందర్భంగా తమ గ్రామం మీదుగా వందలాదిమంది శివస్వాములు శ్రీశైలం పుణ్యక్షేత్రానికి వెళుతున్నారని తమ గ్రామంపై వెళ్లే శివస్వాములకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరుగుతుందని ఆ సమయంలో నీటి సౌకర్యం ఇబ్బందిగా ఉండడం వలన ఈ మంచినీటి బోరు వేయించడం జరిగిందన్నారు. గ్రామంలో ఆయా కాలనీల్లో నీటి సమస్య ఉంటే వెంటనే తన దృష్టికి తీసుకురావాలన్నారు.

## పోసాని కృష్ణమురళీను వెంటనే అరెస్టు చేయాలి

**- తెదేపా మండల కన్వీనర్ అశోక్ యాదవ్,తెదేపా బిసి సెల్ అధికార ప్రతినిధి మణేకుర్తి రాజశేఖర్**

**ఆలూరు,నవంబరు 14,ప్రభాతవార్త :** టివి5,టిటిడి చైర్మన్ బిఆర్ నాయుడుపై అనుచిత వ్యాఖ్యలు చేసిన వైకాపా నేత,సినీ నటుడు పోసాని కృష్ణమురళీనువెంటనే అరెస్టు చేయాలని ఆలూరు తెదేపా మండల కన్వీనర్ అశోక్ యాదవ్,తెదేపా బిసి సెల్ అధికార ప్రతినిధి మణేకుర్తి రాజశేఖర్, టిఎన్‌టియుసి జిల్లా కార్యదర్శి అంజి,తెలుగు యువత నియోజకవర్గ అధికార ప్రతినిధి అంబన్న,పెద్దహోతూరు సర్పంచ్ వీరేష్‌లు అన్నారు. గురువారం పోసాని మురళీకృష్ణపై స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐకు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టివి5 న్యూస్ చానెల్ చైర్మన్ బిఆర్ నాయుడుపై సినీ నటుడు పోసాని కృష్ణమురళీ 13-11-2024న సాక్షి మీడియాలో అసభ్యకరంగా అనుచిత వ్యాఖ్యలు చేయడమే కాకుండ ఆయన పరువుకు భంగం కలిగించే విధంగా టివి5 న్యూస్ చానెల్‌ను నింధిస్తూ బిఆర్ నాయుడు సిఎం చంద్రబాబునాయుడు కాళ్ల నాకడం వల్ల టిటిడి చైర్మన్ పదవి వచ్చిందని,బిఆర్ నాయుడు ఒక గూండా అని వాడు ప్రభుత్వానికి ఊడిగం చేస్తున్నాడని సిఎం మరియు కూటమి ప్రభుత్వాన్ని దిగజార్చే విధంగా మాట్లాడుతూ ప్రజల పక్షాన పోరాటం చేస్తున్న మీడియాపై సమాజం తలదించుకునేలా అసభ్య పదజాలం ఉపయోగించి మాట్లాడిన వీడియోను విడుదల చేసిన పోసాని కృష్ణమురళీనుపై దర్యాప్తు జరిపి ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని వారు కోరారు. వీరితో పాటు పాత్రికేయులు చంద్రమోహన్,గోపాల్,తెదేపా నాయకులు ఉగాది రాము,నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




## జ్ఞాన సంపార్జనం కోసం భగవద్‌గీత చాలా అవసరం

**కోవెలకుంట్ల, నవంబరు 14,ప్రభాతవార్త :** విద్యార్థి దశలో జ్ఞాన సంపార్జన కోసం ప్రతి విద్యార్థి భగవద్‌గీత పుస్తకాని పఠించాలని సప్తగిరి పాఠశాలల అదినేత సప్తగిరి నాగేశ్వరరెడ్డి అన్నారు.గురువారము తిరుపతి దేవస్థానము అందించిన భగవద్‌గీత 470 పుస్తకాలను సప్తగిరి పాఠశాలల కరస్పాండెంట్ నాగేశ్వరరెడ్డి విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈసందర్భముగా అయన మాట్లాడుతూ విద్యార్థులు జ్ఞాన సంపార్జన కోసం ప్రతి ఒక్కరు ఈ పుస్తకాని ఒన పఠించాలని చెపా ్వరు.



# ప్రజల సమస్యల గురించి నీ కేమితెలుసని మాట్లాడుతున్నావు : ఎమ్మెల్యే విరూపాక్షి

- అభివృద్ధి గురించి నా పై విమర్శలు చేస్తావా
- ప్రతిపక్ష హోదా ఇవ్వనందుకే అసెంబ్లీకి వెళ్లలేదు
- కమిషన్ కోసమే ఇన్‌చార్జ్ పదవా
- అధికారంలో ఉన్నావు కదా నిధులు తీసుకురా..
- నా గురించి విమర్శిస్తే నీ బయోడేటా బయటపెడతా
- ఆలూరు టీడీపీ ఇన్‌చార్జ్ పై మండిపడ్డ ఎమ్మెల్యే విరూపాక్షి



**ఆలూరు రూరల్, నవంబర్14, ప్రభాతవార్త:**
ఆలూరులో గురువారం ఆర్అండ్‌బీ గెస్ట్‌హౌస్‌లో ఆలూరు ఎమ్మెల్యే విరూపాక్షి మాట్లాడుతూ ఆలూరు నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జ్ వీరభద్రగౌడ్ ఎమ్మెల్యే విరూపాక్షి అసెంబ్లీకి వెళ్లకుండా విజయవాడలో కాలక్షేపం చేస్తున్నారని నా గురించి మాట్లాడుతుంటే నవ్వొస్తుందన్నారు. మీ నాయకుడు తన కాళ్లు తానే మొక్కుకుని నేనే దేవుడంటే ఎలా ప్రతిపక్షం లేకుండా అసెంబ్లీ ఎలా నిర్వహిస్తారని ప్రతిపక్ష హోదా ఇవ్వాలని మేం డిమాండ్ చేయడంతో కనీసం స్పందన లేకపోవడంతో మా పార్టీ అధిష్ఠానం నిర్ణయం మేరకు అసెంబ్లీకి వెళ్లలేదని ఎమ్మెల్యే విరూపాక్షి స్పష్టం చేశారు. ఆలూరు నియోజకవర్గం పై నీకంటే నాకు ఎక్కువ తెలుసుని ఎమ్మెల్యే విరూపాక్షి అన్నారు. నేను జెడ్పీటీసీగా ఉన్నప్పుడు నియోజకవర్గం మొత్తం పల్లె పల్లె తిరుగుతూ ప్రజల సమస్యలను తెలుసుకుని నాకు తోచిన సహాయం మరియు నాకు వచ్చిన గ్రాంట్లతో సీసీ రోడ్లు, తాగునీరు వంటివి ఏర్పాటు చేయించానని అందుకే ప్రజలు నా వైపు మొగ్గుచూపడంతో ఆ మేరకు అధిష్ఠానం సర్వేలో నా పేరు ప్రకటించిందని అందుకే నియోజకవర్గ ప్రజలు నన్ను ఆశీర్వదించి నన్ను అసెంబ్లీకి పంపారని అది గుర్తించుకుని మాట్లాడితే బాగుంటుందని ఆయన హెచ్చరించారు. నీకు ధైర్యం ఉంటే డణాపురం నుండి హోళగుంద రోడ్డు పాడైపోవడంతో హోళగుంద నుండి ఆదోనికి ప్రయాణించే ప్రయాణికులు నరకయాతన అనుభవిస్తున్నారని మీ నాయకుడి దగ్గరకు వెళ్లి రోడ్డు మరియు నగరడోణ, వేదావతి రిజర్వాయర్ల కోసం పోరాడి నియోజకవర్గ సమస్యలను తీర్చాలన్నారు. అంతేగాని నా పైన అనవసర నిందలు వేస్తే ఊరుకునేదేలేదని ఆయన అన్నారు. అంతేకాకుండా ప్రతి మండలంలో మా ఎంపిపిలు ఉన్నారని మీకు ఏ విధంగా సహాయం కావాలన్నా అందిస్తామని నియోజకవర్గం అభివృద్ధి చెందుతుందంటే ఎల్లవేళలా మా జెడ్పీటీసీలు, ఎంపిపిలు సహాయ సహకారాలు అందిస్తారని ఆయన తెలియజేశారు. అలాగే నేను జెడ్పీటీసీగా ఉన్నప్పుడు మా కార్యకర్తలకు ఎలాంటి కమిషన్ లేకుండా వర్క్‌లు చేసుకోవాలని అభివృద్ధి పనులు అప్పగించానని ఆయన తెలిపారు. ఇప్పుడు నీలాగా మిడ్డే మీల్స్‌కు, డీలర్‌షిప్‌లకు, ఫీల్డ్ అసిసెంట్లకు లక్షలు వసూళ్లు చేసే బుద్ధి నాదికాదన్నారు. అలాగే పేకాట మరియు రేషన్ బియ్యం తరలింపు, కర్ణాటక మద్యం లాంటి వ్యాపారులను బినామీలతో చేయించడంలేదని నీలాగా నీచ రాజకీయాలు చేయడంలేదు కాబట్టే నన్ను నాలుగేళ్లలోనే ఎమ్మెల్యే సీటులో కూర్చోబెట్టారని అది గుర్తుంచుకోవాలని ఆయన హితవు పలికారు. 2014 నుండి 2019 వరకు నియోజకవర్గం మొత్తం ఇసుక, రేషన్ బియ్యం, నీరు చెట్టు కింద కోట్లల్లో సంపాదించుకుని ఎప్పుడైతే సీటు రాకపోవడంతో కార్యకర్తలను నడి రోడ్డు పై వదిలేసి వెళ్లిపోయిన నీచమైన నాయకుడు నీవని, 2019 నుండి 2024 వరకు కార్యకర్తలు పట్టించుకోకుండా నీ సొంత వ్యాపారులు చూసుకుంటూ కార్యకర్తల యోగక్షేమాల గురించి పట్టించుకోకుండా వారి పై కన్నెత్తి చూడలేదని అలాంటి వ్యక్తివి నువ్వు నా గురించి మాట్లాడడం ఎంతో వరకు సమంజసమని ఇప్పటికైనా నా గురించి మాట్లాడకుండా ఆలూరు నియోజకవర్గం అభివృద్ధి గురించి మీ నాయకుడితో చర్చించి అభివృద్ధి పనుల పై దృష్టిసారించాలని ఎమ్మెల్యే విరూపాక్షి హితవు పలికారు.

# సహకార సంఘాల బలోపేతానికి కృషి చేయండి - కలెక్టరు

**నంద్యాల, నవంబరు 14, ప్రభాతవార్త ప్రతినిధి**
సహకార సంఘాలలోని లోటుపాట్లను అదికమించి సహకార స:ఘాల బలోపేతానికి సమిష్టిగా కృషి చేయాలని జిల్లా కలెక్టరు రాజకుమారి అన్నారు గురువారము నంద్యాల పట్టణంలోని జెవిఅర్ఓ నగరు హౌస్ బిల్డింగ్ కోఅపరేటివ్ సొసైటీ అవరణములో 71వ అఖిల బాతరత సహకార సంఘాల వారోత్సవాలల్లో కలెక్టరు ముఖ్య అథిదిగా పాల్గొన్నారు. ఈ సందర్భముగా కలెక్టరు సహకార పతాకాన్ని అవిష్కరించి జిల్లాలో అఖిలబారత సహకార ప్రానంబోత్స వాలను ప్రారంబించారు. జిల్లా సహకార అదికారి వెంకటసుబ్బయ్య జేంఒఆర్ నగరు సిహెచ్‌బియస్ సంఘ అద్యక్షులు నారాయణ, డిఅర్డిఏ పిడి శ్రీదరరెడ్డిబ ఉమ్మడి జిల్లా సహకార కేంద్ర బ్యాంకు జనరల్ మేనేజరు శివలీల, విజయాడైరీ మేనేజింగ్ డైరెక్టరు ప్రదీప్‌కుమారు కోవెలకుంట్ల కోఅపరేటివ్ బ్యాంకు అద్యక్షులు సముద్రాలశ్రీనివాసరావు, రాష్ట్ర సహకార యూనియన్ ప్రతినిది యన్ నర్సింహారెడ్డి గ్రామ ఐక్య సంఘం సభ్యులు సహకార సంఘాల పాలకవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు. కలెక్టరు మాట్లాడుతూ సహకార సంఘాల బలోపేతానాకి అన్ని సంఘాల పాలకవర్గ సభ్యులు సహకార శాఖ అదికారులు బ్యాంకు సిబ్బంది ప్రాదమిక సహకార సిబ్బంది తమ వంతు కృషి చేయాలన్నారు. సహకర చట్టాలకుబైలాలకు సంఘ సభ్యులు లోబడి పని చేస్తూ సహకార సంఘాల అబివృద్దికి దోహదం చేయాలని కలెక్టరు తెలిపారు, సహకార సంస్థల నిర్వీర్యనికి అవకాశము ఇవ్వకుండా సహకార సంస్థలలోని లోటపాట్లను అదికమించి అబివృద్ధిచేసుకోవాలి స్న బాద్యత మన అందరిపై ఉందని కలెక్టరు చెప్పారు.



సంఘాలలోని అడిట విచారన అంశాలలో తప్పు చేసిన వ్యక్తులకు దండన ఇవ్వడములో కూడా సహకార సంఘాలు వెనుకబడ్డాయన్నారు. సహకార సంఘాల కంటే కమర్శియల ం బ్యాంకులు అర్ధికంగా ఎంతో ముందుకు వెళ్లుతున్నాయన్నారు. సహకరా సంఘాలు అర్ధికంగా నిలదొక్కుకొనేందుకు అన్ని సంఘాల పాలకవర్గ భ్యులు సహకార అదికారులు సమిష్టి కృషి చేసి సహకార సంఘాల బలోపేతానాకి విశేషకృషి చేయాల్సిన అవసరము ఉందని ఈ సందర్భముగా కలెక్టరు గుర్తు చేశారు. అలాగే వారోత్సవాలను ఈనెల 20వరకు నిర్ణీత షెడ్యూల్: ప్రకారము విజయవంతము చేయాలని కలెక్టరు కోరారు. అంతకు ముందు సహకార గీతాలాపనలో పాల్గొన్న విద్యార్థులను కలెక్టరు అబినందించారు.

## నేడు ఎమ్మెల్యే ఆలూరుకు రాక..

**ఆలూరు, నవంబరు 14, ప్రభాతవార్త**



ఆలూరు పట్టణంలో కొట్టాల వీధి నందు వెలసిన శ్రీ ఉరుకుంద ఈరన్న స్వామి దేవాలయం నందు కార్తీక పౌర్ణమి సందర్భంగా ఈరన్న స్వామికి అభిషేకం, పూజా కార్యక్రమాల్లో పాల్గొనేందుకు ఎమ్మెల్యే బుసేని విరుపాక్షి నేడు ఆలూరుకు వస్తున్నట్లు ఎమ్మెల్యే తనయుడు, యువ నాయకుడు బుసేని చంద్రశేఖర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలూరు మండలంలోని ప్రతి వైకాపా నాయకులు, కార్యకర్త, సీనియర్ నాయకులు, ఎంపిపి, జడ్‌పిటిసి, అన్ని గ్రామాల ఎంపిటిసిలు, సర్పంచ్‌లు, సచివాలయ కన్వీనర్లు ఉదయం 11గంటలకు ఆర్అండ్‌బి గెస్ట్‌హౌస్ దగ్గరకు రావాలని పిలుపునిచ్చారు.

## రీసర్వేలో వచ్చిన భూ సమస్యలను పరిశీలించిన సబ్ కలెక్టర్

**ఆదోని, నవంబరు 14, ప్రభాతవార్త**
రీసర్వేలో వచ్చిన భూ సమస్యలను సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. గురువారం పెద్దకడుబూరు మండలం రంగాపురం గ్రామంలో రీసర్వేలో వచ్చిన భూ సమస్యలను గ్రామసభ ఏర్పాటు చేసి దరఖాస్తు చేసుకున్న వాటికి క్షేత్రస్థాయిలో అధికారులతో కలిసి సబ్ కలెక్టర్ పర్యవేక్షించారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ మాట్లాడుతూ గ్రామసభలో రీసర్వే ద్వారా వచ్చిన భూ సమస్యలు భూమి కొలతల్లో హెచ్చుతగ్గులు, సర్వేనెంబర్ తప్పులు, చెక్‌బంధులపై అభ్యంతరాలు, జాయింట్ ఎల్పీఎంలు మొదలగు భూ సమస్యలను వేగవంతంగా పరిష్కరించాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ శ్రీనాథ్, డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ సర్వేయర్ శ్రీనివాసరాజు, మండల సర్వేయర్ తేజస్విని తదితరులు పాల్గొన్నారు.

## భానకచర్ల క్రాస్ రెగ్యులేటర్ నుంచి..

– 189 టిఎంసిల కృష్ణా జలాలు తరలింపు



**పాములపాడు, నవంబర్ 14, ప్రభాతవార్త:**
ఎగువన కురుసిన వర్షాలతో జలాశయాలకు జళకళ సంతరించుకుంది. ఖరీఫ్ సీజన్ ఆరంభం నుంచి నేటి వరకు కృష్ణా జలాల తరలింపు సజావుగా సాగుతుంది. భానకచర్ల క్రాస్ రెగ్యులేటర్ నుండి తెలుగుగంగ కాల్వకు 91 టిఎంసిలు, గాలేరు నగరి సుజల స్రవంతి కాల్వకు 74 టిఎంపిలు, ఎస్కేఫ్ ఛానల్ కాల్వకు 23 టిఎంసిల నీటిని ఇప్పటి వరకు తరలించినట్లు తెలుగుంగ అధికారుల వెల్లడించారు. ఇలా ఉండగా చరిత్రలో ఎన్నడులేనివిధంగా భానకచర్ల క్రాస్ రెగ్యులేటర్ నుంచి తెలుగుగంగ అధికారులు 189 టిఎంసిల కృష్ణా జలాలను వెలుగోడు, గండికోట, సోమశిల, గోరుకల్లు, అవుకు, కండలేరు తదితర జలాశయాలకే కాకుంగా చెన్నై నగరానికి తాగునీటి అవసరాలకు తరలించారు.

## నాణ్యత ప్రమాణాలు పాటించి పనులు చేయండి

: ఆర్అండ్‌బి గెస్ట్‌హౌస్ పనులు పరిశీలించిన ఎమ్మెల్యే విరుపాక్షి



**ఆలూరు, నవంబరు 14, ప్రభాతవార్త**
ఆలూరు పట్టణంలో ఆర్అండ్‌బి గెస్ట్‌హౌస్‌లో రూ. 3కోట్ల30లక్షలతో జరుగుతున్న పనులను నాణ్యత ప్రమాణాలు పాటించి చేయాలని ఆలూరు ఎమ్మెల్యే బుసేని విరుపాక్షి అన్నారు. గురువారం పట్టణంలోని ఆర్అండ్‌బి గెస్ట్‌హౌస్ నందు జరుగుతున్న పనులను ఎమ్మెల్యే విరుపాక్షి పరిశీలించి మాట్లాడుతూ తమ వైకాపా ప్రభుత్వంలో ఆర్అండ్‌బి గెస్ట్‌హౌస్‌కు రూ. 3కోట్ల30లక్షలతో నిధులు మంజూరు కావడం జరిగిందన్నారు. కాంట్రాక్టర్ పనులను వేగవంతంగా, నాణ్యతతో పూర్తి చేయాలన్నారు. ఎమ్మెల్యేతో పాటు కోకన్వీనర్ అరికెర వీరేష్, కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

# యాగంటి క్షేత్రంలో పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని దంపతుల పూజలు

- కార్తీక పౌర్ణమి ఆకాశ మహోదీపోత్సవం ఏర్పాట్ల పరిశీలన
- మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో ఆకాశ మహాదీపోత్సవం



**బనగానపల్లె, నవంబర్14, ప్రభాతవార్త:**
కార్తీక మాసోత్సవంను పురస్కరించుకుని 15న కార్తీక పౌర్ణమి రోజున బనగానపల్లె మండలం ఎర్రమల్ల కొండల్లోలో వెలసిన సుప్రసిద్ధ శైవక్షేత్రం యాగంటి శ్రీ ఉమామహేశ్వరస్వామి దేవస్థానంలో నిత్యం వెలిగే ఆకాశ దీపం భక్తులు వెలిగించే లక్ష దీపోత్సవం వెలుగులతోపాటు ఎర్రమల్ల కొండల్లోని ఎగువన ఉన్న పశ్చిమ పర్వత సానువుల్లో ఆకాశ మహా దీపోత్సవం వెలుగుతో అలరారనుంది. వివరాల్లోకి వెళితే దేశంలో ఎక్కడాలేని విధంగా ఈ క్షేత్రంలో శివుడు లింగాకారంలో కాకుండా పార్వతి సమేతంగా ఉగ్రరూపాన స్వయంభుగా వెలిసి భక్తులకు దర్శనమిస్తున్నారు. సాధారణ రోజుల్లోనే కాకుండా ప్రతి ఏటా మాఘమాసంలో, కార్తీక మాసంలో, శివరాత్రి పండుగ పర్వదినాల్లో పెద్దఎత్తున భక్తులు ఈ క్షేత్రానికి వచ్చి ఉమామహేశ్వర్లను దర్శించుకుంటారు. కాలజ్ఞాన తత్వవేత్త శ్రీ మద్విరాట్ వీరబ్రహ్మేంద్రస్వామి తన కాలజ్ఞానంలో కలియుగాంతనా యాగంటి బసవయ్య అంతకంతకు పెరిగి రంకె వేస్తాడని ప్రవచించిన నంది విగ్రహం ఇక్కడ ప్రత్యేకత. అలాగే నిత్యం జాలువారే నీటిబుగ్గ ప్రవాహంతో ఏర్పడిన చిన్న కొనేరు, పెద్ద కొనేరు భక్తులను కనువిందు చేస్తుంటాయి. దీంతో రెండు తెలుగు రాష్ట్రాల నుంచే కాకుండా కర్ణాటక, మహారాష్ట్ర ప్రాంతాల నుంచి శివానుగ్రహంతో పాటు సహజసిద్ధమైన ప్రకృతి రమణీయత వీక్షించేందుకు పెద్దఎత్తున భక్తులు వస్తుండడంతో ఈ క్షేత్రంలో నిత్యం సందడి నెలకొంది. అయితే ఇంతటి ప్రాశస్త్యం ఉన్న యాగంటి క్షేత్రం మరింత ప్రసిద్ధి చెందేలా శ్రీ ఉమామహేశ్వరస్వామి ప్రియభక్తుడు, క్షేత్రం అభివృద్ధికి అహర్నిశలు తపించే పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి ఈ క్షేత్రంలో ప్రతి ఏడాది కార్తీక పౌర్ణమి రోజున అఖండ జ్యోతి వెలిగేలా ఏర్పాట్లు చేశారు. యాగంటి పర్వత సానువుల్లో ఒక గిరి పై అరుణాచలంలో పౌర్ణమి రోజున ఎలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తారో అలాంటి ఏర్పాట్లు 2022లో చేశారు. ప్రధానంగా అఖండ జ్యోతిని వెలిగించేందుకు 1000 కేజీల ఆవు నెయ్యితో 150 నుండి 180మీటర్ల దీపపు వత్తి వెలిగేలా శాశ్వత స్థూపం ఏర్పాటు చేశారు. 2022లో మొట్టమొదటిసారి అఖండ జ్యోతి వెలుగులు క్షేత్రం నలుదిశలా ప్రసరించాయి. ఈ ఏడాది కూడా మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి శ్రీ ఉమామహేశ్వర నిత్యాన్నదాన సంస్థ దాతల సహకారంతో శుక్రవారం కార్తీక పౌర్ణమి రోజున 5.30గంటలకు మహా దీపోత్సవ జ్యోతిని వెలిగించడానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు.

## గ్రంధాలయ అభివృద్ధికి తనవంతు కృషిచేస్తా



– ఎంపీ బస్తిపాటి నాగరాజు

**కర్నూలు హాస్పిటల్, నవంబర్ 13, ప్రభాతవార్త:**
గ్రంథాలయ అభివృద్ధికి తనవంతు కృషిచేస్తానని కర్నూలు ఎంపీ బస్తాపాటి నాగరాజు అన్నారు. నగరంలోని జిల్లా గ్రంథాలయంలో నిర్వహించిన 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో ఆయన పాల్గొన్నారు. ఈసందర్భంగా ఎంపీ బస్తిపాటి మాట్లాడుతూ గ్రంథాలయాలు విద్యార్థి దశలో ప్రముఖ పాత్ర పోషిస్తాయన్నారు. గ్రంథాలయాల ద్వారా విద్యార్థులు పోటీ పరీక్షలకు సిద్ధమవడంతో పాటు సామాన్యప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. పార్లమెంటులో కూడ పెద్దగ్రంథాలయం ఉందని తాను ఎంపీగా ఎన్నికైన తరువాత అందులో సభ్యత్వం తీసుకున్నానన్నారు. కర్నూలు జిల్లాలో అన్ని గ్రామాల్లో గ్రంథాలయాలు ఏర్పాటు చేస్తే విద్యార్థులకు విద్య పట్ల చైతన్యం కలిగి వలసలు కూడ నివారించే అవకాశం ఉంటుందన్నారు. కొండారెడ్డి బురుజు వరకు ఏర్పాటుచేసిన వారోత్సవాల ప్రారంభోత్సవ ర్యాలీని ఎంపీ జెండా ఊపి ప్రారంభించారు. అంతకు ముందు ఎంపీ బస్తిపాటి గ్రంథాలయంలోని సరస్వతీదేవి గ్రంథాలయ పితామహుడు గాడిచర్ల హరిసర్వోత్తమరావు విగ్రహాలకు పూలమాలలు వేశారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సెక్రెటరీ ప్రకాష్, మాజీ గ్రంథాలయ చైర్మన్లు చంద్రశేఖర్, గంగాధర్‌రెడ్డి, ఉప గ్రంథాలయ అధికారి పెద్దక్క, గ్రంథాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఖాతాదారులకు మెరుగైన సేవలు అందిస్తాం

: సహకార బ్యాంక్ మేనేజర్ వెంకటరమణ



**నందికొట్కూరుటౌన్, నవంబర్ 14, ప్రభాతవార్త :**
ఖాతాదారులకు మెరుగైన సేవలు అందించి సహకార బ్యాంకుల అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తున్నామని నందికొట్కూరు సహకార కేంద్ర బ్యాంకు మేనేజర్ వెంకటరమణ అన్నారు. గురువారం పట్టణంలోని కేంద్ర సహకార బ్యాంకు అవరణలో 71వ సహకార వారోత్సవాలను బ్యాంకు సిబ్బందితో కలిసి ఘనంగా ప్రారంభించారు. పతాకావిష్కరించిన అనంతరం బ్యాంకు మేనేజర్ వెంకటరమణ మాట్లాడుతూ కార్పొరేట్ బ్యాంకులకు ధీటుగా సహకార బ్యాంకులు ఖాతాదారులకు సేవలు అందిస్తున్నాయన్నారు. దేశ, రాష్ట్ర అర్థిక వ్యవస్థలో ప్రధానమైన వ్యవసాయరంగంపై అధారపడిన రైతాంగానికి వెన్నుదన్నుగా సహకార బ్యాంకు నిలుస్తుందన్నారు. రైతులకు వ్యవసాయ రుణాలతో పాటు పాడిపశువుల పెంపకాన్ని ప్రోత్సహించేందుకు కూడా తాము రుణ సౌకర్యం కల్పిస్తున్నామన్నారు. సహకార సొసైటీలను రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. సకాలంలో రుణాలు చెల్లించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సహకార బ్యాంక్ సూపర్‌వైజర్ చక్రపాణిరెడ్డి, మేనేజర్ శిరీష, పగిడ్యాల సిఈఓ ఖాజామొహిద్దీన్, క్యాషియర్ మహేశ్వరరెడ్డి, అసిస్టెంట్ మేనేజర్ స్పందన, చరిత, డైలీ డిపాజిట్ ఏజెంట్‌లు మల్లికార్జున, జయరాం, అటెండర్స్ శ్యాంప్రసాద్, శివన్న తదితరులు పాల్గొన్నారు.

## కర్నూలు అర్బన్ డెవలప్‌మెంట్ చైర్మన్ బాధ్యతలు చేపట్టిన సోమిశెట్టి



**కర్నూలు హాస్పిటల్, నవంబర్ 14, ప్రభాతవార్త:**
కర్నూలు అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటి కుడా చైర్మన్‌గా నగరంలోని కుడా కార్యాలయం నందు కుటుంబ సభ్యులు, తెలుగుదేశం నాయకులు, అధికారులు, అభిమానుల మధ్య జిల్లా జాయింట్ కలెక్టరు, కుడా వైస్ చైర్మన్ బి నవ్య సమక్షంలో పదవి బాధ్యతలు సోమిశెట్టి వెంకటేశ్వర్లు స్వీకరించడం జరిగింది. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌లు తనపై నమ్మకంతో రెండవసారి కుడా చైర్మన్‌గా అవకాశం ఇవ్వడం చాల సంతోషంగా ఉందన్నారు. ప్రభుత్వం నాపై నమ్మకంతో ఇచ్చిన పదవిని సక్రమంగా చేపట్టి వారు నాపై ఉంచిన నమ్మకాన్ని ఎక్కడా వమ్ము చేయకుండా అవినీతి అక్రమాలకు తావులేకుండా నిర్వర్తిస్తానని తెలిపారు. గత ప్రభుత్వం నియమించిన కుడా చైర్మన్ చాల చోట్ల అవకతవకలకు పాల్పడ్డారని దొంగ లేఅవుట్లు వేసి ప్రభుత్వ ఆదాయానికి గండికొట్టారనే ప్రాథమిక ఫిర్యాదులు తన దృష్టికి వచ్చాయన్నారు. జిల్లాలోని 14 నియోజకవర్గాల్లో పూర్తి లాభాల బాట నడిపించేందుకు తగిన ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామన్నారు. ముఖ్యమంత్రికి ఆర్యవైశ్యులపై ఎంతో నమ్మకం మరియు ప్రేమ ఉన్నాయని అందుకే రాష్ట్ర మంత్రిగా టీజీ భరత్‌ను, ఆర్యవైశ్య రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్‌గా డూండి రాకేష్‌ను, కుడా చైర్మన్‌గా తనను నియమించారని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం బలోపేతానికి కృషిచేస్తానని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో రాజ్యసభ మాజీ సభ్యులు టీజీ వెంకటేష్, జిల్లా టిడిపి అధ్యక్షులు తిక్కారెడ్డి, ప్రధాన కార్యదర్శి అకేపోగు ప్రభాకర్, సోమిశెట్టి నవీన్, వై నాగేశ్వర్‌యాదవ్, నాగేంద్ర, సోమిశెట్టి కిశోర్, ఎల్వి ప్రసాద్, మహేష్ గౌడ్, పేరపోగురాజు పి చిన్నమారెన్న, తదితరులు పాల్గొన్నారు.

## అబివృద్ధి జరుగాలంటే విజన్ లీడరు.. చంద్రబాబుతోనే సాధ్యం




**నంద్యాల, నవంబరు 14, ప్రభాతవార్త ప్రతినిధి**
మన రాష్ట్రంలో అబివృద్ధి పథముల నడువాలంటే అది విజన్ ఉన్న లీడరు రాష్ట్ర ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడుకే సాధ్యమని రాష్ట్ర మైనార్టి కార్పరేషన్ చైర్మన్ ముస్తాక్ అహమ్మద్ అన్నారు. చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన పిదప మొదటి సారిగా నంద్యాలకు ముస్తక్‌అమహ్మద్ రావడము జరిగింది. ఈసందర్భగా అయనకు ఘన స్వాగతము పలికారు ముస్లీంలు అనంతరము ర్యాలీగా వెళ్లి పద్యావతి నగరులో నూతనకార్యాలయంను ప్రారంబించారు. అయన విలేకర్లతో మాట్లాడుతూ రాష్ట్రంలో జగనే ప్రభుత్వహయాంలో మైనార్టిలు బయటికి రావాలంటే బటయపడే రోజుల్లోనే టిడిపి జెండాను దైర్యముగా పట్టుకోవాలని మైనార్టిలకు అండగా నిలువాలని తాను పిలుపి నిచ్చానని చెప్పారు. కూటమి ప్రభుత్వంలో నంద్యాలపట్టనానికిమహర్దశ లబిస్తుందని చెప్పారు వైసిపి ప్రభుత్వంలో మైనార్టిలు బయటకు రావాలంటేబయ. నడేవారని అన్నారు. మైనార్టిలు ఎందరో టిడిపికి వీరాబిమానులు ఉన్నా వైసిపి ప్రభుత్వ వైఖరికి టిడిపి జెండా పట్టుకోవాలంటేనే మైనార్టిలు బయటపడే స్తితికి వైసిపి ప్రభుత్వం తీసుకోవచ్చిందని అంరోపించారు. కూటమి ప్రభుతత్వాని గెలిపించుకేంటే మైనార్టిల సమస్యలు తీరుతాయని రాష్ట్ర వ్యాప్తంగా మైనార్టిలకు తేలియ చేసి దైర్యం నింపామని చెప్పారు. వైసిపి ప్రభుత్వం మైనార్టిలమద్య చిచ్చు పేట్టేందుకు బిజేపి పోత్తును అస్త్రంగా వారుకుందని విమర్శించారు. బిజేపి అలియన్సుకు బయపడ్డ వద మైనార్టికు రాష్ట్రమంతా తిరిగి చెప్పడముతో అన్ని వర్గాలు జైకోటాయని చెప్పారు. రాష్ట్రంబాగుపడాలంటే విజన్ ఉన్న చంద్రబాబుతోనే సాద్యమని ప్రజలు నిరూపించి గెలిపించారని చెప్పారు

## ఆలయాల వద్ద జాగ్రత్తలు పాటించండి

**కొత్తపల్లి, నవంబర్ 14, ప్రభాతవార్త:** సప్తనదుల సంగమేశ్వరంలో కార్తీకపౌర్ణమి సందరభంగా ఆలయాలకు అధిక సంఖ్యలో భక్తులు వస్తారని ఆలయాల వద్ద సిబ్బంది జాగ్రత్తలు పాటించాలని ఎస్ఐ ఎం కేశవ సూచించారు. గురువారం మండలంలోని సంగమేశ్వరం వద్ద ఉమా మహేశ్వర ఆలయం ఎగువ పుష్కరఘాట్‌లను పరిశీలించారు. ఈసందర్భంగా ఆయనమాట్లాడుతూ ఆలయాల వద్ద ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండాపోలీస్ సిబ్బందితో భద్రత నిర్వహిస్తామన్నారు. అదేవిధంగా సంగమేశ్వరం, పుష్కరఘాట్ వద్ద ప్రత్యే నిఘా ఏర్పాటు చేస్తామన్నారు. ఆలయాల సిబ్బంది భక్తులకు ఎప్పటికప్పుడు జాగ్రత్తలను తెలియజేస్తు ఉండాలన్నారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా చూసుకోవాలన్నారు. కృష్ణానదిలో స్నానాలు అచరించేటప్పుడు భక్తులు ఎంతో జాగ్రత్త వహించాలని చెప్పారు. ఆయన వెంట ఆలయ పురోహితుడు రఘురామ శర్మ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# కరివేన గ్రామంలో షాక్ సర్క్యూట్‌తో భారీ అగ్ని ప్రమాదం

: రూ.5లక్షలు ఆస్థి నష్టం
: సర్వంకోల్పోయిన కుటుంబం
: అగ్నిమాపకశాఖ అధికారుల రాకతో మంటలు ఆదుపులోకి



**ఆత్మకూరు, నవంబర్14, ప్రభాతవార్త:**
మండల పరిధిలోని కరివేన గ్రామంలో షాక్‌సర్క్యూట్‌తో భారీ అగ్నిప్రమాదం జరిగి గుడిసె దగ్ధం అయిన సంఘటన గురువారం చోటు చేసుకుంది. భాదితురాలు గద్దా అన్నమ్మ భర్త శ్రీనివాసులు తెలిపిన వివరాలు ఉన్నాయి అద్దెగుడిసెలో తమ కుటుంబ సభ్యులతో నివాసం ఉంటూ ప్రతిరోజు లాగానే ఇంట్లో వంటపని అన్ని పనులు చూసుకోని రోజు కూలికి వెళ్లి జీవనం కొనసాగిస్తున్నామని అన్నారు. ఆకశ్మికంగా షాక్‌సర్క్యూట్‌తో గుడిసె దగ్ధమైన విషయాన్ని కాలనీ ప్రజలు నా దృష్టికి తీసుకరావడం జరిగిందన్నారు. దాదాపు రూ. 5లక్షలు ఆస్థి నష్టం వాటిలిందని గుర్తు చేశారు. వంటిమీద ఉన్న బట్టలు తప్ప అన్ని బుడిదపాలు అయ్యాయని మీడియా ముందు కన్నీరుమున్నీరు అయింది. ప్రభుత్వ సహాయం కోసం ఎదురుచూస్తున్న గ్రామస్తులు మంటలు చలరేగిన వెంటనే అగ్నిమాపకశాఖకు సమాచారం అందించడంతో మంటలు అదుపుచేసే వాహనంను తీసుకోని అగ్నికి అహుతి అవుతున్న మంటలను ఆదుపులోకి తీసుకోని వచ్చారు. సర్వం కోల్పోయిన కుటుంబానికి సహాయం అందించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నారు.
ఈ విషయంపై ఆత్మకూరు అగ్నిమాపకశాఖ అధికారి భీముడునాయక్‌ను ప్రభాతవార్త వివరణ కోరగా... కరివేన గ్రామంలో గుడిసె దగ్ధమైన విషయం అగ్నిమాపకశాఖ అధికారులకు సమాచారం రావడంతో వెంటనే సిబ్బందితో కలసి మంటలను అదుపులోకి తెచ్చేందుకు అగ్నిమాపకశాఖ అధికారులు ముందుంటారని ఆత్మకూరు అగ్నిమాపక శాఖ అధికారి భీముడునాయక్ పేర్కొన్నారు. దాదాపు రూ. 5లక్షల ఆస్థి నష్టం వాటిలిందని తెలియజేశారు. షాక్ సర్క్యూట్‌తో ఈ ప్రమాదం జరిగిందని గుర్తించామని తెలిపారు.

